# రచయిత పరిచయం

రచయిత (ఎం. నాగ శేష కుమార్), రెబ్బెన గ్రామంలో జన్మించి, పాత్రికేయ వృత్తిలో 30 ఏండ్ల నుంచి పని చేస్తున్నారు. మారుమూల జిల్లా ఆదాలాబాద్ లోని ఆసిఫాబాద్ లో పాత్రికేయ జీవితం ప్రారంభించి, సుదీర్ఘ కాలం తెలుగు, హిందీ పత్రికల్లో హైదరాబాద్ లో వివిధ హోదాల్లో పనిచేసారు. గ్రామ స్థాయిలో ప్రారంభమైన పాత్రికేయ జీవితంలో స్టాఫ్ రిపోర్టర్, సీనియర్ రిపోర్టర్‌గా, బ్యూరో చీఫ్ గా బాధ్యతలు నిర్వహించారు. దక్షిణ భారతదేశంలోని హైదరాబాద్ లో స్థాపించిన మొదటి బహు భాషా న్యూస్ ఛానల్ హెచ్. వై. టీవీ లో అసిస్టెంట్ ఎడిటర్, బ్యూరో చీఫ్‌గా పనిచేశారు. అంతే కాకుండా ప్రముఖ తెలుగు దిన పత్రిక ఆంధ్రజ్యోతికి ఢిల్లీలో స్పెషల్ కరెస్పాండెంట్ గా పనిచేశారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి ఢిల్లీ లో, అదీ ఆంధ్ర జ్యోతి లాంటి పత్రికకు పనిచేసిన మొదటి వాడని చెప్పవచ్చు.

పాత్రికేయుడిగానే కాకుండా తెలుగు, హిందీ పత్రికల్లో కాలమిస్ట్ గా కూడా చిరపరిచితుడు. దైనిక్ భాస్కర్, అవుట్ లుక్ (హిందీ) లాంటి ఉత్తర భారత దేశ పత్రికలకూ ఎం. అభినవ్ కుమార్ పేరిట ఎడిట్ పేజీ ఆర్టికల్స్ రాస్తుంటారు. . ముఖ్యంగా ఆయన ఆంధ్రపభ లో 'నాగ స్వరం' పేరిట రాసిన ఎడిట్ పేజి ఆర్టికల్స్, జనపక్షం మాస పత్రికలో తెలంగాణ ఉద్యమ సమయంలో (తెలంగాణ యాస తో) రాసిన 'చాయ్-పానీ' ఆర్టికల్స్ తో పాటు హిందీ మిలాప్ డైలీ దిన పత్రికలో ప్రతి వారం రాసిన 'జాన్-పహచాన్, సచివాలయ్ కే గలియారేసే' అనే ఆర్టికల్స్ విశ్లేషకులను, రాజకీయ పరిశీలకులను ఆకర్షించాయి. ఇప్పటికే ఇవి పుస్తకాలుగా కూర్చబడ్డాయి కూడా. పాత్రికేయ వృత్తిలో భాగంగా రచయితకు ఎంతోమంది రాజకీయనాయకులతో, ప్రముఖ వ్యక్తులతో కలిసి పనిచేస్తూ, వారిని దగ్గరనుంచి గమనించే అవకాశం లభించింది. అంతే కాకుండా మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రారంభం నుండి అంటే మన ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు తెలుగు దేశం పార్టీ నుండి వైదొలిగి, తన ఉపసభాపతి పదివికే కాకుండా, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసినప్పటి నుంచి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం వరకు పలు ముఖ్య ఘట్టాలకు ప్రత్యక్షంగా పాలు పంచుకున్నారు.

# విషయ సూచిక


1. వ్యక్తిత్వ వికాసం.. పర్సనాలిటీ డెవలప్ మెంట్ (4)

2. పర్సనాలిటీ అంటే ఏమిటి (5)

3. 'పర్సనాలిటీ' ని ఎలా డెవలప్ చేసుకోవాలి? (9)

4. గెలవడం కంటే ఆడటంలో ఆనందం పొందండి (11)

5. మీరు విన్నర్ అవుతారా? రన్నర్ అవుతారా (12)

6. మిమ్మల్ని మీరు తెలుసు కోండి. (13)

7. మీ శత్రువులు ఎవరు (15)

8. శరీరాకృతి (బాడీ షేప్) (17)

9. బాడీ లాంగ్వేజ్ (18)

10. చిరునవ్వే ముఖ్య ఆభరణం (18)

11. మాటలే మంత్రాలు (19)

12. ఎలామాట్లాడాలి? (22)

13. మంచి శ్రోతగా మారితే, మాటకారి అవుతారు (24)

14. దేవుడున్నాడా? దయ్యాలున్నాయా? (24)

15. పరోపకారం మిదమ్ శరీరం (27)

16. నిరంతర శ్రమ, మీ విజయానికి తొలిమెట్టు (28)

17. చిన్నప్పటి నుంచి వినే తాబేలు.. కుందేలు కథే (30)

18. ఎదుటి వారిని తక్కువగా అంచనా వేయకండి (31)

19. మీకు మీరే శత్రువు (31)

20. శరీరంపట్ల కఠినంగా ప్రవర్తించండి (33)

21. బి పాజిటివ్ (33)

22. ఫెయిల్యూర్ కి కారణం వెతికి పట్టుకోండి (35)

23. సంతోషమే సగం బలం (36)

24. పైసా జిస్కేపాస్ హై దునియా ఉస్ కి దాస్ హై (36)

25. కొత్త వారితో కలవండి-
బిడియం పోగుట్టుకోండి (37)

26. పరీక్షల ముందు ఎలా ఉండాలి. (38)

27. డిజైర్ - టార్గెట్..రెండూ ఒకటే కావాలి (40)

28. రోజూ పేపర్ చదవండి.
కొత్త విషయాలు తెలుసుకోండి (42)

29. ఇంగ్లీషు రావాలంటే రేడియో వినండి (42)

30. పడుకునే ముందు రోజుకో గంటైనా
పుస్తకం చదవండి (44)

31. సినిమాలకి, ఎంటర్టైన్మెంటుకూ
సమయం కేటాయించండి (45)

32. మీ జీవితంలో సాధించడానికి ఎంతో టైం
ఉండదు (45)

33. జీవ వైవిధ్యం నుంచి నేర్చుకోండి (46)

34. ఈ రోజే ఆఖరైతే ఎలా ఉంటుందో
ఆలోచించండి (48)

35. పని చేయండి ఫలితం అదే వస్తుంది (50)

36. సక్సెస్ ఫుల్ పర్సనాలిటీ కావాలనుకుంటున్నారా?
గ్రేట్ పర్సనాలిటీ కావాలనుకుంటున్నారా? (53)

37. వరల్డ్ మ్యాప్ చూసారా? అంతా గందరగోళమే.
అలాగే జీవితం (53)

# చిన్నమాట

వ్యక్తిత్వ వికాసం...చెప్పాలంటే ఇది చాలా పెద్ద విషయము.. లోతైనది. విస్తృతమైనది. గిరిజన ప్రాంతాల్లో సామాజిక సేవ చేయాలన్న ఓ మహత్తర సంకల్పంలో భాగంగా స్నేహితులతో కలిసి స్టెప్..(STEP, Society for Tribal Empowerment Programs) అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మోటివేషన్ (Motivation) క్లాసులు తీసుకుంటుండగా ఈ విషయంపై పుస్తకం రాయాలన్న ఆలోచన వచ్చింది. పెద్ద పెద్ద వ్యక్తుల గురించి అంటే..అబ్దుల్ కలామ్...లాంటి వారి గురించి, వారు చెప్పిన కొటేషన్స్ పిల్లలకు చెప్పినప్పుడు, ఆ గిరిజన విద్యార్థులు చూపిన స్పందన బాగుండటంతో మేము గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు కూడా మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేయాలన్న ఆలోచన కలిగింది. అసలు ఈ ప్రాంత విద్యార్థులకు ఎలాంటి మోటివేషన్ అవసరం?, ఎంత మంది విద్యార్థులున్నారు?, ఇలాంటి కోర్సులు 'హైదరాబాద్' లాంటి పట్టణాల్లో లాగా ఇక్కడ ఎవరైనా ఇస్తున్నారా? అన్న విషయాల గురించి తెలుసుకున్న తరువాత ఎన్నో ఆసక్తి కరమైన విషయాలు తెలిసాయి. ఆ తరువాత గ్రామీణ పిల్లలకు మా సంస్థ తరుపున మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చాం. కాని ఓ రోజు క్లాసులు చెప్తే సరిపోదని, వారికి ఆ తరువాత చుదువుకునేందుకు కొంత నోట్సు కూడా ఇస్తే బాగుంటుందన్న ఆలోచన ఈ నోట్స్ రాయడానికి కారణమైంది.

**ఎం.నాగ శేష కుమార్, 9849486750**

mail: mnskumar1@gmail.com,

ngo.step@yahoo.com.

## 1. వ్యక్తిత్వ వికాసం...పర్సనాలిటీ డెవలప్ మెంట్...

ఈ మధ్యకాలంలో చాలా వినిపిస్తున్న మాట. ముఖ్యంగా సాఫ్టవేర్ (కంప్యూటర్ ఇంజనీరింగ్ చదివి) ఉద్యోగాల వేటలో ఉన్న విద్యార్థులు ఎక్కువగా వినే మాట. రాష్ట్రంలో మల్టీనేషనల్ కంపెనీల (అంతర్జాతీయ కంపెనీల) స్థాపన తరువత వాటిలో జీతాలు మొట్టమొదలే అయిదు అంకెల జీతంతో ప్రారంభమవుతుండం, ఇంటర్ చదివిన వారికీ బీపీఓ లాంటి ఉద్యోగంలో కనీసం 15000 వేల రూపాయల జీతంతో ప్రారంభం అవుతుండటంతో డిగ్రీ సర్టిఫికెట్లతో పాటు పర్సనాలిటీ డెవెలప్ మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడానికంటూ కొత్తగా కోచింగ్ సెంటర్లు వెలిసాయి. నిజానికి భారతీయ సంస్కృతిలోనూ, ఇక్కడి విద్యావిధానంలో పురాతన కాలంలోనే వ్యక్తిత్వ వికాసం అనే విషయం పొందు పరచబడ్డది. ఇంకా చెప్పాలంటే మన దేశంలో ఎందరో మహాత్ములు, ప్రముఖ రచయితలు, చరిత్రకారులు దైనం దిన జీవితంలో పామరులు సైతం ఉన్నత విలువలు పాటించాలని ఎన్నో సూక్తులు చెప్పారు. మన పురాణాలు, రామాయణ, భాగవత ఇత్యాది కావ్యాలలో అంతర్లీనంగా ఎన్నో విషయాలున్నాయి. వాటిలోని సూక్ష్మాన్ని గ్రహించితే మనిషికి గొప్ప వ్యక్తిత్వమే కాక జీవితంలో మహోన్నత స్థానం దక్కుతుంది. కాని మనం బ్రిటిష్ విద్యా విధానం పై ఉన్న మోజులో పడి మన సంస్కృతిలో ఉన్న చిన్న, చిన్న విషయాలను కూడా గ్రహించక పోవడంతో ఈ ఖర్మ ఏర్పడ్డది. మనం రోజూ పత్రికల్లో చిన్న, చిన్న విషయాలకే విద్యార్థులు, ప్రేమికులు, ఒకరేమిటి పెద్దలు, పిల్లలు అనే భేధం లేకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న వార్తలు చదువుతుంటాం.. బంగారం లాంటి జీవితాన్ని మధ్యలోనే

ముగించుకుంటున్నారు. పరీక్షల్లో పాస్ కాకపోయినా పర్లేదు. పరీక్షల్లో ఫెయిల్ అయితే సప్లమెంటరీ రాసి పాస్ కావచ్చు. కాని పరీక్షల్లో ఫెయిల్ అయ్యామన్న నిరాశతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులకు తిరిగి జీవితం తీసుకురాలేము కదా. అందుకే ఈ రోజుల్లో విద్యార్థులకు జీవితంలో గెలవాలంటే పర్సనాలిటీ డెవలప్ మెంట్ ముఖ్యం అయిపోయింది కాబట్టి మొదట విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే జీవితంలో ఉన్నత స్థానం పొందగలగుతారు.

## 2. పర్సనాలిటీ అంటే ఏమిటి...

ఇంగ్లీషులో 'పర్సనాలిటీ' అంటే తెలుగులో వ్యక్తిత్వం. వ్యక్తిత్వానికి చదువుకు ఏం సంబంధం.... అసలు ఉద్యోగానికి అర్హతలు చదువే కదా... అంటే ...డిగ్రీ, పి.జీ., పి.హెచ్.డీ., ఒక్కో ఉద్యోగానికి వాటికి సంబంధించన కోర్సులుంటాయి. అంటే ఆ ఉద్యోగం చేయటానికి కావలసిన నైపుణ్యాన్ని పెంచేవి. అలాగే టీచర్ ఉద్యోగానికి ...టీటీసి (డిఎడ్),..బి.ఎడ్., డాక్టరు ఉద్యోగానికి ఎం.బి.బి.ఎస్., ఇంజనీర్ కావాలంటే బీ.ఈ., బీ.టెక్. ...ఇలాంటివే కదా... కొత్తగా ఈ పర్సనాలిటీ పరీక్షలేమిటి... అని అందరికీ అనుమానం వస్తుంది. కానీ పిల్లలందరూ తెలుసుకోవాల్సింది మరోకటి ఉంది. అసలు ఉద్యోగానికి కావాలిసింది చదువు... అంటే డిగ్రీ మాత్రమే... కాని జీవించడానికి కావలసింది వ్యక్తిత్వ వికాసమే (personality developmen). జీవితాన్ని జీవించడానికి మనకు కాలేజీల్లో డిగ్రీలు సంపాయించుకుంటే సరిపోదని, చదువుకోకపోయినా ప్రతి మనిషికి సంస్కారం ముఖ్యమని తెలుసుకోవాలి. సంస్కారానికి చదువుకు

ఎంతో తేడా ఉంది. అలాగే చదువుకు, విజ్ఞతకూ (జు౹బఝ్ఱశీఅఉ ఔఱం౹శీఎ) మధ్య కూడా చాలా తేడావుంది. ముందు విద్యార్థులు వీటి మధ్య తేడాని తెలుసుకోవాలి. కొన్ని క్లిష్ట సమయాలలో మనం విజ్ఞతతో వ్యవహరించాలి అని అంటుంటారు మన పెద్దలు. అంటే విజ్ఞతతో కూడిన ప్రవర్తన అంటే ఏమిటి అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది.

ఇంగ్లీషులో 'పర్సనాలిటీ' అంటే తెలుగులో అర్థం స్వరూపం అని సహజంగా అని చెప్పుకుంటాం. కాని 'సైకాలజీ' (మానసిక శాస్త్రం) లో 'పర్సనాలిటీ' అంటే మరో విధంగా చెప్పవచ్చు. 'సైకాలజీ' శాస్త్రంలో 'లాటిన్' భాషలో ఉన్న 'పర్సోనా' (ఔవతీంశీఋ) నుంచి తీసుకుంది. 'పర్సోనా' అంటే ముసుగు అన్న అర్థం. నటులు తమ పాత్ర కనుగునంగా ధరించే ముసుగు అని అర్థం. అంటే ఓ నటుడు రాజు వేషం వేస్తే ఆ పాత్రకు తగ్గ దుస్తులు ధరిచడం, మరో సేవకుడి పాత్ర వేస్తే అందుకు తగ్గట్లు బట్టలు వేసుకోవడం అన్నమాట. అంటే పాత్రకు తగ్గట్టుగా ముసుగు ధరించడం. అంటే మనం కూడా మన పాత్రకు తగ్గట్టుగా ముసుగులను ధరించి, ఆ పాత్రలో జీవించక పోయినా కనిసం నటిస్తే ఆ పాత్ర రక్తి కడుతుంది కదా.. అందుకే మనం జీవితంలో కూడా చేసే పనికి లేదా ఉద్యోగానికి తగ్గట్లుగా ప్రవర్తించడంలో మెలుకువలు నేర్పించేదే 'పర్సనాలిటీ డెవలప్ మెంట్' కోర్సు. మన ప్రవర్తనను మూడు రకాలుగా విభజించవచ్చు.

ఒకటి... సహజంగా ఉండేది. రెండు... తెచ్చిపెట్టుకునేది (కృత్రిమం), మూడు..సంధర్భానుసారం, సమయానుకూలంగా మార్చుకునేది. ఇదే చాలా ముఖ్యమైనది. అంటే మనం చేసే ఉద్యోగానికి కావలసిన విధంగా (ముసుగు ధరించడం) వ్యవహరించడం.

మన భారతీయ సంస్కృతి లో 'పర్సనాలిటీ డెవలప్ మెంట్' అంటే సమయ స్ఫూర్తి, సంస్కారం, విజ్ఞత అన్నీ కలగలసిన వ్యక్తిత్వం అని స్థూలంగా చెప్పుకోవచ్చు. మనం భారతీయ సంస్కృతిని అలవరుచకుని, పెద్దలు చెప్పిన నాలుగు మంచి మాటలు ఆచరిస్తే ఆటోమేటిక్ గా మనకు ఆ విద్య అబ్బుతుంది. కాని మనం పరదేశ సంస్కృతి మోజులో పడి భారతీయ సంస్కృతి పట్ల చిన్నచూపు చూపుతున్నాం.

ఉదాహరణకు మన తెలుగులో ముఖ్యంగా ఎన్నో రకాల సుభాషితాలున్నాయి...శతకాలున్నాయి...అంటే మంచిమాటలు కాని వాటిని ఎవరూ చదవటంలేదు.వాటిలో ముఖ్యమైనది...వేమన శతకం అని చెప్పవచ్చు...జీవితానికి పనికి వచ్చే చాలా విషయాలను వేమన పామరులకు సైతం అర్థం అయ్యేట్లు పద్యాల రూపంలో మనకు చెప్పారు. ఓ పదేళ్ళ క్రితం ఏ గ్రామంలో చూసినా, ఏ రైతును పలకరించినా, గడ గడా వేమన శతకంలోని పద్యాలు పాడేవారు. కాని ఈ రోజుల్లో పదో తరగతి పాసైన విద్యార్థికీ పట్టు మని పది వేమన పద్యాలు రావన్నది నగ్న సత్యం. ఉదాహరణకు అందరికీ సుపరిచితమైన ఉప్పు, కప్పూరంబు నొక్కపోలికనుండు, చూడ చూడ రుచుల జాడవేరయా.. పురుషులందు పుణ్య పురుషులు వేరయా, విశ్వధాభిరామ వినుర వేమ... అన్న పద్యాన్ని చూద్దాం. ఈ పద్యంతో మనం జీవితానికి సంబంధించిన చాల పెద్ద విషయాన్ని సునాయాసంగా తెలుసుకోవచ్చు.ఉప్పూ, కర్పూరము..రెండూ చూడటానికి ఒకేలాగ... అంటే తెల్లగానే కనబడతాయి.. కాని వాటి రుచిలో మాత్రం చాలా తేడా ఉంటుంది... పురుషులందరూ ఒకేలాగ కనిపించినా వారిలో పుణ్యపురుషులు (మంచివాళ్ళు) వేరుగా ఉంటారు. దాన్ని గ్రహించాలని వేమన చాలా చక్కగా వివరించారు. అంటే మనం

కండ్లతో చూసిన దాన్ని గుడ్డిగా నమ్మవద్దని చెప్పారు.

ఇలాంటి విషయాలన్నీ కలగలిపిన విజ్ఞత తో కూడిన ప్రవర్తనే, మన వ్యక్తిత్వన్ని ప్రతిబింబిస్తుంది. కాబట్టి మన భారతీయులకు వ్యక్తిత్వ వికాసం అనే సబ్జక్టు కొత్తదేమీ కాదు. విద్యార్యులు ఇలాంటి చిన్న, చిన్న విషయాలను మరింత ఆకళింపు చేసుకుని అమలు చేస్తే గొప్ప వ్యక్తిత్వమున్న వ్యక్తులుగా మారుతారు. అది నిస్సందేహం. అయితే ఇక్కడే ఇంకో విషయం చెప్పుకోవాలి.. ఇంగ్లీషులో పర్సన్....అంటే మనిషి...కాని పర్సనాలిటీ...అనే పదంలో రెండు రకాల అర్థాలు ఇమిడి ఉన్నాయి. పర్సనాలిటీ...అంటే మనకు కనిపించే బాహ్య స్వరూపం... రెండోది అంతర్గతం... మనం తరుచుగా కండలు తిరిగి, ఒడ్డూ పొడుగు ఉన్న మనిషిని చూడగానే ఏం 'పర్సనాలిటీ' రా బాబూ అని అబ్బుర పడతాం... అలాగే అంతర్గతంగానూ నిజాయితీ, పరోపకారం, సమయస్ఫూర్తి, మృధు స్వభావి ఇలాంటి సుగుణాలు ఉన్న మనిషి గురించి చెప్పుకునేటప్పుడు కూడా "గ్రేట్ పర్సనాలిటీ' అని అంటుంటారు. అంటే మనిషికీ వన్నె తెచ్చేది బాహ్య(ముఖం) రూపమే కాకుండా అంత: స్యభావమూ (అంతర్ముఖం) కీర్తి ప్రతిష్టలు పెంచుతుంది. పైన కనిపించే దేవుడిచ్చిన ముఖాన్ని మరింత అందంగా మార్చుకునే అవకాశం ఎలాగూ లేదు. మహా అంటే ముఖానికి 'పౌడరు' రాసుకుంటాం. లేదా 'ఫయిర్ అండ్ లవ్లీ' రాసుకుంటాం. కాని దాని వల్ల మన ముఖం మాత్రం అందంగా కాదు. కొద్ది సేపు నూనె కనబడకుండా చేసుకోవచ్చేమో. కాని మనం కొంచెం శ్రద్ధ తీసుకుంటే అంతర్ముఖాన్ని అందంగా తీర్చుకోవచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకుంటే అందరిలో మంచి పేరు సంపాదించుకోవచ్చు. గొప్పవారిగా పరిగణింప బడవచ్చు.

## 3. 'పర్సనాలిటీ'ని ఎలా డెవలప్ (వ్యక్తిత్వ కాసం) చేసుకోవాలి?

మనం కనిపించే మన బాహ్యారూపంతో పాటు అంతర్ముఖాన్నీ తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే మనం విజయం సాధిస్తాం, ఏ పనిలో నైనా సఫలీకృతం (సక్సెస్) అవుతాం. 'సక్సెస్' ఎవరికి అవసరం లేదు. ప్రతి ఒక్కరూ మనం చేసే పనిలో 'సక్సెస్' సాధించాలనుకుంటారు. అంటే ఉదాహరణకు ప్రతి విద్యార్థి తన క్లాసులో ఉత్తీర్ణుడు కావాలని కోరుకుంటాడు. 'ఫస్ట్' రావాలిఅని కోరుకుంటారు. ఎవరూ 'ఫెయిల్' కావాలని కోరుకోరు. అలాగే వ్యాపారవస్థుడు తన వ్యాపారం బాగా నడిచి లాభాలు గడించాలనుకుంటాడు. రాజకీయ నాయకుడు ఎన్నికల్లో గెలవాలనుకుంటాడు. ఆటగాడు ప్రతి పోటీలో గెలవాలని కోరుకుంటాడు. ఎవరూ ఓడిపోవాలని కోరుకోరు. ఓడిపోవాలనికోరుకున్నవాడు ఆట ఆడటమే 'వేస్ట్' కదా.. కాని మనం ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. ఆట ఆడినవారందరూ గెలిస్తే ఇక ఓడేవారెవరు. అంటే మనం నేర్చుకోవాల్సిన విషయం ఏమిటంటే గెలవడానికే ఆడినా ఒకేసారిఅందరూ గెలవలేరు. అయితే ఓటమిని కూడా మనం ఆస్వాదించడమే వ్యక్తిత్వ వికాసంఅంటారు. నేటి ఓటమి రెపటి గెలుపుకు నాంది కావాలి. ఓడినా మరో సారి గెలుపు సాధించే వరకు నిరంతర ప్రయత్నం చేయడమే గొప్ప వ్యక్తిత్వ మన్న విషయం తెలుసుకోవాలి. ఆటలో ఓడిపోగానే నిరాశపడకుండా గెలిచిన వాణ్ణి మనస్పూర్తిగా అభినందించడమే వ్యక్తిత్వ వికాసం. గెలచిన వాడి గెలుపుకు కారణాలతో పాటు ఓటమికి గల కారణలు తెలుసుకోని విశ్లేషించడమే వ్యక్తిత్వ వికాసం. గజినీ మహ్మద్

భారతదేశంపై 17 సార్లు దండయాత్ర చేశాడు. ఓడిపోయిన ప్రతిసారి బతుకు జీవుడా అని పారిపోయి తిరిగి యుద్ధానికి కావలసిన సైన్యాన్ని కూడగట్టుకుని మళ్ళీ దండయాత్ర కొచ్చాడు. 16 సార్లు ఓడిపోయినా నిరాశపడకుండా తిరిగి యుద్ధానికి కావలసిన ప్రయత్నాలు చేశాడు. గజినీ మహమ్మద్ కథ నుంచి మనం నేర్చుకోవాల్సింది అదే.

'ఎలక్ట్రిక్ బల్బ్' ను కనిపెట్టిన ప్రముఖ 'సైంటిస్టు థామస్ ఎడ్సన్' కూడా 13 సార్లు విఫలమైన తరువాత 14 వ సారి 'బల్బ్' కనిపెట్టడంలో 'సక్సెస్' అయినాడు. ప్రతిసారీ ఎంతో కష్టపడి 'బల్బ్' కనిపెట్టానికి చేసిన ప్రయత్నంలో 'ఫెయిల్' అయినా నిరుత్సాహ పడలేదు. ప్రతిసారి తన ప్రయత్నంలో ఉన్న లోపాన్ని గ్రహించడానికి ప్రయత్నం చేసాడు. అతన్నీ మనం ఆదర్శంగా తీసుకోవాలి. మన లక్ష్యం నెరవేరే వరకు ఎన్ని కష్టాలైన ఎదుర్కొన్ని నిరంతరం ప్రయత్నించడమే 'సక్సెస్' సూత్రానికి మూలం. లక్ష్యం నెరవేరలేదని నిరుత్సాహ పడి మనసు మార్చుకోవద్దు. 'సక్సెస్' రావాలంటే నిరంతరంగా కృషి చేయాలి. ఓటమికి గెలుపు ఎంతో దూరంలో ఉండదు. కాని గెలుపు సాధించేలోపే నీరసించి వెనుకడుగు వేస్తే గెలుపు వెక్కిరిస్తూనే ఉంటుంది. మీకు ఇక్కడ మరో విషయం చెప్పాలి. ప్రతి ఒక్కరికి సీతాకోక చిలుక తెలుసుకదా. సీతకోక చిలుక జీవిన ప్రక్రియ తెలుసుకుందాం.. ముందు లార్వా..తో ప్రారంభమై నాలుగు దశల్లో సీతకోక చిలుకలా తయారవుతుంది. కాని గమనించాల్సిన విషయం ఏమిటంటే సీతాకోక చిలుక కంటే ముందు దశ గొంగళపురుగు దశ అన్న విషయం అందరు విద్యార్థులకు తెలుసు. గొంగళి పురుగు 21 రోజుల తరువాత సీతాకోక చిలుక లా బయటికి వస్తుంది. కాని సీతాకోక చిలుకగా మారక ముందు గొంగళి పురుగును చూడగానే

మనకు ఒళ్ళు గగుర్పొడుస్తుంది. దాన్ని ముట్టుకోవాలన్న ఆలోచన కూడా రాదు. కాని సీతాకోక చిలుకగా మారిన తరువాత అది ఎగురుతుంటే దాన్ని పట్టుకుని ఆడుకోవాలని అనిపిస్తుంది. చిన్న పిల్లలు వాటిని పట్టుకోవడానికి ప్రయత్నించే సంఘటనలను చూస్తూనే ఉంటాం. కాని ఇక్కడ మనం గొంగళపురుగు దశనుంచి సీతాకోక చిలుకలా మారితే అందరూ మెచ్చుకుంటారన్న విషయం తెలుసుకోవాలి. ఏదైనా మనం సాధిస్తే, గొప్పవాళ్ళమైతే ఈ ప్రపంచమే మనకుదాసోహమంటుంది. అందకు మనం కష్టపడితే నష్టమేంటి. ఆ తరువాత అంతే జేజేలే కదా. ఈ ప్రపంచేమే దాసోహం అవుతుంది కదా. ఇలా ప్రతి విద్యార్థి కొత్తగా ఆలోచించడం నేర్చుకోవాలి.

## 4. గెలవడం కంటే ఆడటంలో ఆనందాన్ని ఆస్వాదించండి..

పిల్లలు ఆటలు ఆడుతుంటారు. కాని ఓడగానే ఏడుస్తుంటారు. అంతలోనే పెద్దవాళ్ళొచ్చి నీవే గెలిచావంటూ సముదాయించి గెలిపించడానికి తెగ ప్రయత్నం చేస్తే ఆ పిల్లలు ఏడుపు ఆపి నవ్వడం ప్రారంభిస్తారు. కాని గెలవాలనుకోవడం మంచిదే కాని ఓడటాన్నీ మనస్ఫూర్తిగా తీసుకోవాలి. మీరు గెలవడం కోసం ఆడకండి. ఆట ఆడితే వచ్చే సంతోషాన్ని పొందడాని కోసం ఆడండి. ఎంత చక్కగా, ఇష్టంగా, శ్రద్ధగా ఆడితే మీరు విజయానికి అంత చేరువైతారు. కాబట్టి విజయంకోసం కాదు ఆట పై ఇష్టంతో ఆడితే 'ఆటోమేటిక్' గా గెలుపు మీ సొంతమైతుంది. ఆటలు ఆడితే వచ్చే సంతోషం కోసమే ఆడితే...ఆపై గెలిస్తే దాన్ని 'బోనస్' గా స్వీకరించండి. మీకు గెలుపు కంటే ఆడటమే ముఖ్యమైతే ఒకవేళ ఓడినా అంతగా బాధ పడాల్సిన

అవసరం ఉండదు.

## 5. మీరు విన్నర్ అవుతారా...రన్నర్ గా మిగులుతారా...

నిజానికి 'విన్నర్' కంటే 'రన్నరప్' గా ఉండటమే జీవితానికి వన్నె తెస్తుంది. నేనైతే 'క్లాసు'లో విద్యార్థి **'ఫస్ట్' రావడం కంటే 'సెకండ్' వస్తేనే జీవితంలో చాలా బాగా స్థిరపడతారని చెబుతాను. అదెలాగో** చూడండి. మీ స్కూల్లో మీరే 'ఫస్టు' అనుకోండి. అంటే 'హైస్కూలు' స్థాయిలో తొమ్మిదో 'క్లాసు'లో, పదో 'క్లాసు'లో 'ఫస్టు' వచ్చారనుకోండి. ఆ తరువాత 'టీ.సి.' తీసుకుని వేరే 'కాలేజీ'లో చేరతారు. కాని అక్కడ వాతావరణం వేరు. 'లెక్చరర్లు' మారుతారు. కొత్తగా చేరిన విద్యార్థుల్లో మీ కంటే బాగా చదివే విద్యార్థి ఉన్నారనుకోండి. ఇంటరులో మరో విద్యార్థి 'క్లాసు'లో 'ఫస్ట్' వస్తే మీరు దాన్ని 'పాజిటివ్' గా తీసుకుని మరింత బాగా చదివితే సరే. కాని మీరు నిరాశ పడితే మరింత వెనకపడి పోతారు. గతంలో పదవ తరగతి వరకు మీరు 'ఫస్ట్' వచ్చే విద్యార్థి కావటాన ఈ సారి 'సెకండ్' వస్తే దాన్ని స్వీకరించే మనస్థత్వం ఉండాలి. దాన్ని 'ఛాలెంజ్'గా తీసుకుని మరింత బాగా చదివితే 'ఫస్ట్' రావచ్చు. కాని ఈ స్ఫూర్తి మీరు 'సెకండ్' వస్తే వస్తుంది. 'ఫస్ట్' వస్తే తల పొగరు వస్తుంది. అందరి కంటే నేనే 'ఫస్టు' అనే అహంకారం మీలో పెరుగుతుంది. మీరు అందర్లో 'బెస్ట్' అనుకుని మీలో ప్రతి ఒక్కరినుంచి ప్రత్యేక గుర్తింపు కోరుకుంటారు. కాని చదువు అయిపోయి ఉద్యోగంలో చేరిన తరువాతనో.. పెళ్ళి అయి జీవితంలో స్థిర పడ్డ తరువాత మీరు మరే విషయంలోనో వెనెకబడితే దాన్ని తట్టుకునే మనస్థైర్యం ఉండక పోతే ఇక అంతే. అంటే మీరు 'క్లాసు'లో 'ఫస్టు' వచ్చి, 'సక్సెస్'

కు అలవాటు పడి ఉంటారు. హఠాత్తుగా 'ఫెయిల్యూర్' ఎదురై, మీరు జీవితంలో వెనుక బడిపోతే దాన్ని ఎదుర్కొనే మనస్థైర్యం ఉండకపోవచ్చు. చిన్న, చిన్న వాటికే మీరు కుంగి పోవచ్చు. జీవితంలో చిన్న, చిన్న విషయాలకే నిరశతో ఆత్మహత్యలు చేసుకున్నారన్న వార్తలు పేపర్లో ఎన్నో చేస్తుంటాం. ఓ రెండు రోజుల క్రిందటే ఇలాంటి వార్త ఒకటి చదివాను. ఇంట్లో తగాదాతో ఓ తహసిల్దార్ ఆత్మచేసుకున్నాడని. తహసీల్దార్ అంటే ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్. ఆ స్థాయిలో ఉన్న అధికారే అలా చేస్తే ఇక సామాన్య రైతు అప్పుల బాధకు ఆత్మహత్య చేసుకున్నాడంటే ఆశ్చర్య పడేదేముంది. అలాగే పదవ తరగతి లో 'ఫెయిల్' అయినామంటూ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారనే వార్తలూ పేపర్లో చూస్తుంటాం. అంటే ఆ విద్యార్థులు మానసిక పరిస్థితి బాగా లేదన్నట్లే. అంతే కాదు ఆ విద్యార్థికివ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన జ్ఞానం కావాలసిందే. ఒకసారి ఓడితే...గెలువటానికి కావలసిన నైపుణ్యాన్ని పెంచుకునే అవకాశం దొరుకుతుంది. గెలుపు కన్నా ఓటమే జీవితాన్ని మరింత తీర్చిదిద్దుతుందన్న విషయాన్ని మర్చిపోవచ్చు. ఎందుకంటే ఓక్కోసారి ఓటమి మీ జీవితంలో ఓ పెద్ద గెలుపుకు పునాది కావచ్చు. అందుకే ఏది జరిగినా మన మంచికే అని 'పాజిటివ్' గా ఆలోచించి, జరుగబోయేదాని గురించి ఆలోచించాలి.

## 6. మిమ్మల్ని మీరు తెలుసుకోండి..

ఏ పని చేయాలన్నా మనం కనీసం ఆ విషయం గురించి తెలుసుకుంటాం. ఉదాహరణకు పరిక్ష రాయాలంటే, పరిక్ష పాస్ కావాలన్నా మనం పుస్తకాలను చదువుతాం. పరీక్షలో ఏ ప్రశ్నలొస్తాయో

తెలియదు కాబట్టి పుస్తకాలను కూలంకషంగా చదువుతాం. అలాగే జీవితంలో మీరు 'సక్సెస్' సాధించాలంటే మిమ్మల్ని మీరు తెలుసుకోండి. మీలో ఉన్న మంచి గుణాలేమిటి...చెడ్డ గుణాలేమిటి... నష్టం కలిగించే అలవాట్లు ఏమైనా ఉన్నాయా... ముందు మీ లో ఉన్న లోపాలను మీరు గుర్తించుకొని వాటిని సవరించుకోండి. ముఖ్యంగా ప్రతి మనిషి తన లోని మంచి గుణాల కంటే ఎదుటి వారి గుణాలను తొందరగా గ్రహిస్తారు. ఉదాహరణకు ఎవరైనా మంచి గొంతుతో, రాగంతో శ్రావ్యంగా పాటలు పాడుతున్నారను కోండి. వెంటనే మనం స్పందిస్తాం. వారి వయసు, ఇతర వివరాలను పోల్చుకుంటూ వారిని పొగుడుతాం. చిన్న పిల్లలైతే... 'చిన్న పిల్లైనా ఎంత బాగా పాడింది' అని. అలాగే ఏ సంగీత సాధన లేకుండానే ఓ ఊర్లో ఉన్నవాడు మంచిగా, శ్రావ్యంగా పాడితే ... 'సంగీత జ్ఞానం లేకుండానే ఎంత బాగా పాడాడు' అని మెచ్చుకుంటాం.. ఎవరైనా బోమ్మలేస్తున్నా. 'అబ్బా ఎంత బాగా వేశావు... ఎక్కడ నేర్చుకున్నావు' అని మెచ్చుకుంటూ వివరాలు తెలుసుకోవాలని ప్రయత్నిస్తాం. అయితే తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే, వీళ్ళలో ఎవరూ ముందుగా ఏ శిక్షణ తీసుకోకుండానే అలా మనం మెచ్చుకునే సామర్థ్యం పొందడానికి కారణ ఏమిటి. కారణం ఒకటే. 'పుర్రెకో గుణం..జిహ్వాకో రుచి' అనే సామెత వినే ఉంటారు కదా... మనలో ఒకరికి తీపంటే ఇష్టం ఉంటే మరొకరికి పులుపంటే ఇష్టం ఉంటుంది. మరొకరికి కారం. అలాగే ఒక్కొక్కరికి ఒక్కోదానిపై ఇష్టం ఉంటుంది. అలాగే ఒకరికి పాటలంటే ఇష్టమనుకోండి... వాళ్ళు చిన్నప్పటి నుంచి పాటలను చాలా శ్రద్ధగా విని, వాటిని పాడుతూఉంటారు. దాంతో వారు రాగాలాపన చేయటంలో పట్టు సాధిస్తారు. అయితే వయసు పెరిగిన కొద్ది ఆ

యా పనులను మరింత సాధన చేసిన మెళుకువలు నేర్చుకుంటే మరింత ప్రావీణ్యత సాధిస్తారు. పుట్టగానే ఎవరూ పండితులు కాలేరు. రచయితలు కాలేరు. గాయకులు కాలేరు. ఆర్టిస్టులు కాలేరు. ఇష్టంతో సాధన చేస్తే కష్టమైనా ఒంటబట్టించుకోవడానికి ఎంతో సమయం పట్టదు. ఆ విషయం తెలుసుకున్న విద్యార్థికి ఎదురే ఉండదు. ప్రతి విద్యార్థి తనను తెలుసు కోవడం అంటే తనకు ఏ విషయం అంటే ఇష్టమో..ఆ విషయంలో సాధన చేస్తే అభివృద్ధికి అడ్డే ఉండదు.

## 7. మీ శత్రువులు ఎవరు ?

విద్యార్థులు అందరూ మీకు పరీక్షల్లో మార్కులు ఎక్కువ ఎందుకు రాలేదని అడిగిన ప్రతి సారీ వంద కారణాలు చెప్పి తప్పించుకుంటారు. కాని అది తప్పని నిజాయితీగా ఒప్పుకోవాలి. ఉదాహరణకు 'లెక్చరర్' పాఠాలు సరిగా చెప్పలేదు అని జవాబు చెప్పారనుకోండి. మరి క్లాసులో మిగతా విద్యార్థులకు ఎలా ఎక్కువ మార్కులు వచ్చాయని మీకు మీరే ప్రశ్న వేసుకోవాలి.

ఒకే 'లెక్చరర్' అందరికీ పాఠాలు చెప్పాడు. మార్కులు నాకే ఎందుకు తక్కువ వచ్చాయి? అని ఆలోచించాలి. అప్పుడు ఇంకో సమాధానం వస్తుందనుకోండి. వాళ్ళు 'ప్రవేటు ట్యూషన్' కు పోయారని. సరే వారు పోతే మిమ్మల్నీ 'ట్యూషన్' వెళ్తే ఎవరు వద్దన్నారని ప్రశ్నిస్తే జవాబు మరోటి వస్తుంది. 'డబ్బుల్లేవని సమాధానమొస్తే, అవి ఎలా వస్తాయని...మాది బీద కుటుంబమని' అన్నారనుకోండి. 'ఆ డబ్బులు మీరే ఎందుకు సంపాయించొద్దు?' అని ప్రశ్నించుకోవాలి. సమయం లేదని అంటారనుకోండి...కొంచెం రోజూ కంటే ముందు లేవాలి. సమయం అదే మిగుల్తుంది. శత్రువులు

ఎవరో కాదు. 'మీ అభివృద్ధికి మీరే అడ్డు' అన్న విషయం తెలుసుకోండి. జీవితంలో పైకి రావాలంటే మీరు నిరంతరం శ్రమించాల్సిందే. దానికి మరో 'షార్ట్ కట్' లేదు. 'షార్ట్ కట్' ఉన్నా అది శాశ్వతం కాదు. మీ శత్రువు మీ శరీరమే.. మీరు జీవితంలో పైకి రావాలంటే మీరు ముందుగా మీ శరీరం పట్ల కఠినంగా వ్యవహరించండి.

ఉదాహరణకు ఇంటరు విద్యార్థి ఇంట్లో తన తమ్ముడికి ఏదో పాఠం చెప్పుతున్నారనుకోండి. అతడికి ఓ ప్రశ్న కు సమాధానం రాదనుకోండి. వెంటనే దాన్ని పది సార్లు రాసి తీసుకురా... అని చెపుతాడు. పాపం ఆ పిల్లాడు పది సార్లు రాయలా?.. అన్నట్లు మొఖం పెట్టి.. 'తప్పదా' ..అంటూ అడుగుతాడు. అప్పుడు... 'తప్పదు రాయాల్సిందే' అంటాడు.. పిల్లాడికేమో అది కష్టంగా తోస్తుంది. కాని పాఠం చెప్పేవాడికి మాత్రం వాడికి రావాలంటే పదిసార్లు రాయక తప్పదన్న నిర్ణయానికి వచ్చి పిల్లాడి పట్ల 'కఠినంగా' వ్యవహరిస్తాడు. అదే ఆ పిల్లవాడినే స్వయంగా నీవే నిర్ణయించుకో, రాస్తే రాయి.. లేక పోతే నీ ఇష్టం...అని అంటే 'రేపు రాస్తాలే' అని ఆడుకోవడానికి పోతాడు... లేదంటే ఒక్కసారో, రెండు సార్లో రాసి, బద్ధకం వేసో, వేళ్ళు నొప్పిపుడుతున్నాయనో, మరో రోజుకు వాయిదా వేస్తాడు. అయితే మనం ఈ సన్నివేశం నుంచి ఏం నేర్చుకోవాలంటే పిల్లవాడి పట్ల అతను ఎంత కఠినంగా వ్యవహరించాడో.. ఎవరికి వారు తమ పట్ల కూడా కఠినంగా వ్యవహరించాలి. మన శరీరం 'సుఖం' కోరుకుంటుంది. కాని దానికి 'సుఖం రుచి' చూపవద్దు. ఈ బ్రహ్మాండంలో ఏదీ ఉచితంగా, సునాయాసంగా రాదు. వస్తే అది ఎంతో కాలం ఉండదు. అది గాలి బుడగలాంటిదే. ఎప్పుడు పగిలిపోతుందో తెలియదు. అలాంటిది వచ్చినా రాకపోయినా ఒకటే.

కాబట్టి శాశ్వతమైన ఫలితం రావాలంటే కష్ట పడాల్సిందే. మరోమార్గం లేదు. జీవితంలో సక్సెస్ కు అడ్డు మార్గలు లేవు. ఉన్నదల్లా ఒకటే. అది రాజ మార్గమే. అదే కష్టపడే మార్గమే. ఎవరెస్టు సిఖరం ఎక్కాలంటే ఎన్నో కష్టనష్టాలు తప్పవు. అయితే అది అసాధ్యమైతే కాదు. కాని ఒక్క సారి కష్టపడితే జీవితాంతం ఆ ఫలితం మాత్రం మీ వెంటే నీడలా ఉంటుంది కదా.

కష్టపడితేనే ఫలితం సాధ్యమైతుందన్న నగ్న సత్యంతో పాటు జీవితాంతం ఫలితాన్ని మనం అనుభవించ వచ్చని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిందే.

## 8. శరీరాకృతి (బాడీ షేప్)...

చదువుకునే పిల్లలు ముఖ్యంగా తమ శరీరాకృతిని మలుచుకోవడంపై శద్ధ వహించాలి. శరీరం మరీ సన్నగా కాకుండా, మరీ లావుగా కాకుండా సరైన ఆకృతిలో ఉంచుకునేట్లు చూసుకోవాలి. ముఖ్యంగా ఆడపిల్లలు తమ శరీరాకృతిని మలచుకోవడంపై శ్రద్ధ వహించాలి. ఉద్యోగానికే కాదు, పెళ్ళి కావాలన్నా మంచి శరీరాకృతి కావాలన్న విషయం కుదురుతాయన్న విషయం గుర్తుంచుకోవాలి. ఎందుకంటే మనిషి జీవితంలో పెళ్ళి ఒక ముఖ్య ఘట్టమే కదా...

ఉద్యోగమైనా మార వచ్చు. కాని పెళ్ళి మళ్ళీ మళ్ళీ చేసుకోలేం కదా...కాబట్టి పెళ్ళి కోసమైనా ప్రతి యువతీ, యువకుడూ తన శరీరాకృతి పై శ్రద్ధ వహించాలి. అందుకోసం నడక, శ్రమ, ఎక్సర్సైజ్, మితాహారం లాంటి వాటిని అలవరచుకుంటే కొంతైనా శరీరాకృతి మన స్వాధీనంలో ఉంటుంది.

విద్యార్థులు ఉదయాన్నే అంటే సూర్యోదయం కంటే ముందే

నిద్ర లేచి, దైనందిన కార్యక్రమాలలో నిమగ్నం కావాలి. ప్రాత: కాల సూర్యకిరణాలు మన శరీరాన్ని తాకితే మన ముఖం కొత్త కాంతులు వెదజల్లుతుంది. ఆ విషయం ఎవరూ గ్రహించరు. సూర్యోదయాన్నే లేచిన వారు చాలా చురుకుగా వ్యవహరిస్తుంటారు.

## 9. బాడీ లాంగ్వేజ్...

మీరు 'సక్సెస్' సాధించాలంటే ముందు మీ 'బాడీ లాంగ్వేజ్' ని మార్చాలి. అంటే మిమ్మల్ని చూసేవారికి మీ పై మంచి అభిప్రాయం కలిగించే విధంగా ప్రవర్తించడం. మంచి 'డ్రెస్ కోడ్'... మంచి 'హేర్ కట్'... మంచి మాట...ఇలా ... ముఖ్యంగా 'ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ గుడ్ ఇంప్రెషన్' అనే విషయం మీరందరూ వినే వింటారు. అంతెందుకు మన సాంప్రదాయంలో పెళ్ళికి ముందు పెళ్ళి చూపులు ఏర్పాటు చేస్తారు. పెళ్ళికూతురు, పెండ్లికొడుకు ఒకరినొకరు చూసుకుంటారు. ఏం చూసుకుంటారు. చూడగానే ఏం తెలుస్తుంది.

ఈ ప్రశ్నలకు జవాబే... 'ఫస్ట్ ఇంప్రెషనన్.. గుడ్ ఇంప్రెషన్...' అంటే చూడగానే 'ఒకరికొకరు నచ్చారని' చెబితేనే...పెళ్ళి కోసం మరో అడుగు వేస్తారు పెద్దలు. మన సంస్కృతిలోని పెళ్ళి చూపుల ఘట్టంలోనే ఈ విషయం నిబిడీకృతమై ఉంది. కాని మనం దాన్ని గ్రహించం. కాబట్టి, మనం చూడగానే మన పై సదభిప్రాయం కలిగేట్లుగా వేషభూషణలుండాలి.

## 10. చిరునవ్వే ముఖ్య ఆభరణం...

పండగ రోజుల్లో మనం అందరం కొత్త బట్టలేసుకుంటాం. కాని అమ్మాయిలు (ఆడవాళ్ళు) మాత్రం బంగారు ఆభరణాలతో

అలంకరించుకుంటారు. నిజంగా ఎవరిని చూసినా పండగ రోజుల్లో సంతోషంగా ఉంటారు. కొత్త బట్టల్లో బంగారు ఆభరణాలల్లో, ఇంకా అందంగా కనిపిస్తుంటారు. ఆ బట్టలు, బంగారు ఆభరణాలు తీసేస్తే వారు మళ్ళీ మామూలుగానే కనిపిస్తారు. సక్సెస్ కు మరో ముఖ్యమైంది...చిరునవ్వు... మనం సహజంగా నవ్వుతూ కనిపించే వారికి, నవ్వుతూ పలకరించి మాట్లాడుతూ ఉండే మనుషులకు ఎక్కువ మంది స్నేహితులు ఉండటాన్ని గమనిస్తుంటాం. ఎప్పుడూ కోపంగా, చిరాకుగా...నిరాశ, నిస్పృహలతో కనిపించే వారికి స్నేహితులుండరన్న విషయం గమనించాలి. అలాగే నవ్వుతూ ఉన్నవారు ఏ పనైనా సునాయసంగా చేస్తారు. వారు తొందరగా అందరిలో కలిసిపోతారు. దాంతో ఆత్మస్థైర్య కూడా పెరుగుతుంది.

కాబట్టి చిరునవ్వు అనే ఆభరణం తో మనం మన ముఖాన్ని అలంకరించుకోవాలి. అప్పుడు మనం అందరూ మెచ్చుకునే విధంగా ఉంటాం కదా. మరెందుకాలస్యం. మరి చిరునవ్వుతూ మాట్లాడటానికి మీ కెలాంటి పెట్టుబడి అవసరం లేదు కదా.

## 11. మాటలే మంత్రాలు...

సక్సెస్ కు మరో సూత్రం మాటలే అన్నది తెలుపోవాలి... ఇక్కడ మాట కంటే ముందుగా మంత్రం గురించి మాట్లాడుకుందాం. హిందూసాంప్రదాయంలో బ్రాహ్మణులు ఏ హోమం చేసినా..పూజ చేసినా..ఆఖరుకు పెళ్ళి చేసినా...మంత్రాలు చదువుతుంటారు. వాటి అర్థం తెలియక పోయినా వింటానికి చాలా బాగుంటాయి. నిజానికి మన హిందువుల ఇండ్లలో మనం ఉదయాన్నే వేంకటేశ్వర సుప్రభాతం వింటుంటాం. 'కమలాకుచ చూచుకు...' అంటూ... కాని దానర్థం

ఎంతమందికి తెలుసు. 'చాలా మందికి అర్థం తెలియదు' అని నేనంటే ఎవరైన ఖండిస్తారా?... ఖండించలేరు...ఎందుకంటే అది నిజం. కాని మరి 'ఎందుకు వింటారు?' ఏదో దేవుడు శ్లోకాలని అని జవాబిస్తారని అనుకోండి. కాని అంతకంటే మరో నిజం ఏమిటంటే వాటిని వింటుంటే మన 'మనసు పులకరిస్తుంది. ఎంతో హాయిగా అనిపిస్తుంది. దానికి కారణం 'సంగీతం'. 'సంగీతం'..వినడానికి ఇంపుగా ఉంటుంది. వింటే మనసుకు ప్రశాంతతనిస్తుంది. హాయినిస్తుంది.. సంతోషాన్నిస్తుంది. అందుకే సంగీతానికి రాళ్ళే కరుగుతాయంటారు. అలాంటప్పుడు, మనుషులెంత. అందుకే మన పెద్దలు 'నోరు మంచిదైతే ఊరు మంచిదన్న' సామెతను మనకిచ్చారు. ఈ సూత్రం ప్రకారం అందుకే మన మాట కూడా సంగీతంలా మృధువుగా.. సున్నితంగా...ఉండాలి. మనసుకు శాంతం చేకూర్చేలా ఉండాలి. అప్పుడు ఎవరైనా మీ మాటలు వింటారు. అందుకే మీరు మీ మాటను మార్చుకోవాలి. మాటల్లో మృధుత్వం ఉండాలి. చిన్నగా, కఠినమైన పదాలు కాకుండా, మంచిగా మాట్లాడాలి.. దానికి చిరునవ్వును జోడించాలి. అప్పుడు విజయంలో తొలిమెట్టు ఎక్కినట్లే. ఎవరికైనా ఏ పనైనా ... చెప్పేటప్పుడో...సహాయం అడిగేటప్పుడో... కొంచెం మృధువుగా... రిక్వెస్ట్ చేసే ధోరణిలోనే అడిగారనుకుండి.. మీ పని సగం అయినట్లే.. మిగతా సగం అవతలి వారు పూర్తిచేస్తారు. ఒక అధికారి తన కింది ఉద్యోగికి పని చెప్పినా..ఓ గంటలో పూర్తి చెయ్యాలి. లేక పోతేనీ ఉద్యోగం తీసేస్తా... అని అనే బదులు. ఈ పని గంటలో పూర్తి చేయకపోతే నీ ఉద్యోగమే కాదు నాదీ పోతుంది. అని చెప్పారనుకోండి... కింది ఉద్యోగికి ఎలాంటి కోపం రాదు. కాని 'గంటలో పూర్తి చేయకపోతే నీ ఉద్యోగం తీసేస్తా' అని అంటే,

తప్పకుండా మనసులో నైనా తిట్టుకుంటాడు. అలాగే ఎవరినైనా సహాయం కోరెటప్పుడు, కొంచెం సున్నితంగా, మృధువుగా కోరారనుకోండి. తప్పనిసరిగా పని చేసిపెడతారు. కనీసం ఆ పని చేయడాని శతవిధాల ప్రయత్నిస్తారు. ఈ మార్పును మీరు గ్రాహించాలి. మన మాటల వల్లే మనకు ఎంతో మంది మిత్రులు, శత్రువులుగా తయారవుతానరన్న విషయం తెలుసుకోవాలి. మనం ఎవరితో ఏం మాట్లాడాలి? .. ఎలా మాట్లాడాలి?...అన్న విషయాన్ని స్పష్టంగా తెలుసుకోవాలి. ఇంట్లో.. ఫ్రెండ్స్ తో.., ఆఫీసులో.. క్రింది స్థాయి ఉద్యోగులతో ఒకే విధంగా మాట్లాడకూడదు. క్రింది ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు ఆప్యాయంగా ఉండాలి. వారి సమస్యలనూ అప్పుడప్పుడూ వింటూ ఉండాలి. అవసరమైన సహాయం చేయాలి. అప్పుడు మీరు చెప్పిన పని సకాలంలో చేస్తారు. ఆఫీసు సమయం అయిపోయినా, ఆ రోజు సెలవయినా, అర్ధ రాత్రయినా, అపరాత్రయినా, ఎప్పుడైనా, మీరు పిలవగానే వచ్చి మీకు అండగా నిలుస్తారు. అంటే మీరు చేసే పనికి ఇంకొకరు తోడయ్యారంటే మీ పని సులువైనట్లే కదా.. అంటే మీ మాటలే వారి పై మంత్రాల్లా పనిచేస్తాయి. మంత్రాలకు చింతకాయలు రాల్తాయా? అన్న ప్రశ్నకు జవాబు చెప్పలేవేమో కాని మీ మాటలు మంత్రాల్లా ఉంటే మాత్రం ఖచ్చితంగా మీ చుట్టూ ఉన్న వారిపై ప్రభావం చూపస్తాయి. అంటే మీ మాటలు వారిపై మంత్రాల్లా పనిచేస్తాయి. ఇప్పటికైనా మనమందరం మన మాటల్లో కరుకుదనాన్ని తగ్గించి మృధువుగా, ప్రేమగా మాట్లాడం నేర్చుకుందాం. ముఖ్యంగా విద్యార్థులందరూ ఇప్పటికైనా తమ మాటలను మంత్రాల్లా శ్రావ్యంగా, ప్రేమగా, మృధువుగా మార్చుకుంటే ఉన్నత స్థానం మీకెంతో దూరంలో ఉ

ండదని చెపితే నమ్ముతారా? లేదా?

## 12. ఎలా మాట్లాడాలి ?

ఇప్పుడు మీరు మంత్రాల్లా ఎలా మాట్లాడాలి? అని అనుకుంటే.. మీరు సాధన చేయండి...మీరో అద్దం ముందు కూర్చుని మిమ్మల్ని మీరు చూసుకుంటూ మాట్లాడండి. మీరు మాట్లాడేటప్పుడు ముఖ కవళికల్లో వచ్చే మార్పును గమనిస్తూ మాట్లాడండి. ఒకే మాటను కోపంగా మాట్లాడండి. శాంతంగా మాట్లాడండి. చిన్నగా మాట్లాడండి. ఉచ్చారణలో వచ్చే తేడా గమనించండి. ఇంకో విధంగా... అంటే మీరు టీవీలో యాంకర్లు మాట్లాడేటప్పుడు శ్రద్ధగా వినండి.. వారు ఎప్పుడు ఎలా స్పందిస్తున్నారు? ఎవరు బాగా మాట్లాడుతున్నారో గమనించండి. ఎలాంటి భాష మాట్లాడుతున్నారో గుర్తుపెట్టుకోండి. మీకు ఇష్టమైన యాంకరు మాటలను మీరూ అనుకరించండి. ఇంకో రకం. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి వద్దా సెల్ ఫోన్లున్నాయి. అందులో 'వాయిస్ రికార్డింగ్ ఆప్షన్' ఉంటుంది. మీరు ఫోన్ లో మాట్లాడేటప్పుడూ 'రికార్డు' చేయవచ్చు. లేదా సామాన్యంగా మాట్లాడేటప్పుడూ 'రికార్డు' చేయవచ్చు. మీరు ఎప్పుడైనా మీ మాటలను రికార్డు చేసి విన్నారా? .. లేదంటే ఇప్పుడు చేయండి. మీ మాటల్లో 'మాడ్యులేషన్' (వాచకం) ఏ విధంగా ఉంది? అన్న విషయం మీకే తెలుస్తుంది. మీరు ఇతరులపై కోపం వ్యక్త పరచాలంటే కూడా పెద్దగా అరవనవసరం లేదు. చిన్నగా...మృధువుగా మాట్లాడుతూ కూడా కోపంగా ఉన్నామన్న విషయం తెలపవచ్చు. మనలో చాలా మంది కోపం రాగానే చాలా పెద్దగా అరుస్తారు. చాలా కాని అది పెద్ద తప్పు.

ఆ అలవాటు చిన్నప్పుడే మార్చుకోవాలి. ఎందుకంటే చెప్పే విషయం అరిచి చెప్పే కంటే ఎదుటి వారికి మృధువుగా, తన కోపం అర్థం అయ్యేటట్లు చెపితే లాభం ఉంటుంది. ఇంతే కాకుండా ఉదాహరణకు మీరు ఇంట్లో టీవీ చూస్తున్నారనుకోండి. పెద్దగా సౌండ్ పెట్టుకుని వినండి. విషయం అర్థం అవుతుందో, లేదో మీరే అనుభవంలో తెలుసుకోవచ్చు. పెద్దగా ఉంటే మీరు వెంటనే టీవీ రిమోట్ చేతిలోకి తీసుకును సౌండ్‌ను తగ్గిస్తారు. సౌండ్ ఏ స్థాయిలో పెట్టుకుని వింటే అర్థం అవుతుందో అంతే స్థాయిలో పెట్టుకుంటారు. అంటే ఆ యా పరిస్థితులను బట్టి మీరు సౌండ్ స్థాయిని నిర్ణయించుకుంటారు. ఇప్పుడు ఇదే సూత్రాన్ని మీకు మీరు అప్లై చేయండి. మీరే టీవీ అనుకోండి పెద్ద, పెద్దగా అరుచుకుంటూ మాట్లాడితే, అవతలి వారి వద్ద మీ నోరును అదుపులో పెట్టే రిమోట్ ఉంటే ఏం చేస్తారు. వెంటనే సౌండ్ తగ్గిస్తారు. కాని మీరు టీవీ కాదు కాబట్టి ఆయన ఏమీ చెయ్యలేరు. కాని మీ రిమోట్ మీ దగ్గరే ఉంది. మీ నోరు మీ కంట్రోల్ లో ఉంది కదా. మీరు అవతలి వారు కోరుకున్నట్లు చిన్నగా మాట్లాడవచ్చు. కాని ఇక్కడో నిజం తెలుసుకోవాలి. మీకు కోపం వస్తే మీరు మీ ఆధీనంలో ఉండరు. మీరేం మాట్లాడతారో మీకే తెలియదు. అందుకే ఆవేశం ఎన్నో అనర్థాలను తెస్తుందని చెబుతారు. ఇదే ఇందులో తెలుసుకోవాల్సిన నిజం ఇదే. అలాంటప్పుడు మీరు మీ పై పట్టు సాధించండి. ఎలాంటి పరిస్థితుల్లోనూ మీరు నిగ్రహాన్ని కోల్పోకుండా, ప్రశాంతంగా ఉన్నారనుకోండి. మీ మనసు చెప్పినట్లు కాకుండా మీ మెదడు చెప్పినట్లు ప్రవర్తిస్తే మీకు ఇక ఓటమనేదే ఉండదు.

## 13. మంచి శ్రోతగా మారండి...
## ఆ తరువాత మీరే మంచి మాటకారి అవుతారు.

మంచి మాటకారి గా మారాలంటే, ముందు మీరు ముందుగా మంచి శ్రోతగా మారాలి. ఎదుటి వారు చెప్పే విషయాన్ని చాలా జాగ్రతగా వినాలి. దాంతో వారేం ఏం చెప్పదట్చుకున్నారో పూర్తిగా తెలుసుకునే అవకాశం దొరుకుతుంది. ఆ తరువాత మీరు మాట్లాడండి. తొందరపడి ఏదీ మాట్లాడవద్దు. ఒక్కోసారి అవతలి వారు ఏదో అంటారని, అనుకుంటున్నారని భ్రమ పడి మనం ఏదో అనేస్తాం. కాని వారికి అలా అనే అభిప్రాయమే ఉండదు. మనమే భ్రమ పడి కావాలని అని కోరి విరోధం పెంచుకున్నట్లయితుంది. అంతే కాకుండా ఎదుటి వారు చేప్పే విషయాలను వింటే, వారు చెప్పే విషయంలో కొత్తవి ఉంటే విజ్ఞానంతో పాటు, ఓర్పు, సహనం అనే గొప్ప గుణాలు మీకు అబ్బుతాయి. ఓర్పు, సహనం లాంటి గుణాలుంటే ప్రతి మనిషి విజయానికి చేరువలో ఉన్నట్లే. రోజు వారి గొడవల్లో, ఎన్నో సార్లు మన తొందరపాటు కారణం అవుతుంటుంది. కాబట్టి సహనం మనిషిని వివేకవంతున్ని చేస్తుంది. ఆవేశం (కోపం) మనిషి ఆలోచనను చంపేస్తుంది. అందుకే నెమ్మదిగా మాట్లాడే వాళు ్ళ ఎక్కువగా మంచివాళ్ళుగా పేరు తెచ్చుకుంటారు. అందుకే నెమ్మదిగా మాట్లాడటం నేర్చుకోండి.

## 14.దేవుడున్నాడా?...దయ్యాలున్నాయా?..

అనుకోకుండా దేవుడున్నాడా? అనే విషయం ఎందుకొచ్చిందా? అనుకుంటున్నారా... అదీ దేవుడున్నాడా? లేదా?.. దయ్యాలున్నాయా? అనే క్లిష్ట ప్రశ్నకు జవాబు ఎలా చెప్పాలని అనుకుంటున్నారా?... అదేం

లేదు. మన జీవితంలో కూడా ఒక్కోసారి మనకు సంబంధంలేనివి.. మన తప్పు లేకుండానే చాలా క్లిష్ట సమస్యలు వచ్చి పడుతువుంటాయి. వాటిని చూసి నివ్వెరపోయి, నిరాశపడి, నిస్పృహతో నీరసించి పోకండి. దేవుడున్నాడా? దయ్యాలున్నాయా? అన్న ప్రశ్నకు మనం సమాధానం చెప్పాల్సి వస్తే.. కరెక్టుగా ఎలా చెప్తాం? నేనైతే దేవుడినీ చూడలేదు. ఇంతవరకు దయ్యాన్నీ చూడలేదు. కాని దేవుడి లాంటి మనిషిని చూసాను. దయ్యాల్లాంటి వారినీ చూసాను. దేవుడంటే మనకు తెలిసిన లక్షణాలు ఏమిటంటే... దయగలవాడు... కోరిన కోరికలు తీర్చే వాడు.. మంచిని పంచే వాడు. అంతే కదా.. అలాగే దయ్యం అంటే కష్టపెట్టేది, పీక్కుతినేది, క్రూరమైనది. ఇంకొకరిని కష్ట పెట్టి సంతోషించేది. ఇలా ఎన్నైనా దుర్గుణాలు చెప్పవచ్చు. ఎవరైనా మనిషి కష్టాల్లో ఉన్నాడనుకోండి. మీరు పోయి సహాయం చేయండి. తరువాత సహాయం పొందిన వాడు ఏమంటాడంటే.. 'దేవుడిలా వచ్చి ఆదుకున్నాడు' అని అంటాడు. మీరు ఓ సహాయం చేస్తేనే అతను మిమ్మల్ని 'దేవుడ్ని' చేసేసాడే, పదిమంది మిమ్మల్ని 'దేవుడిలాంటి వాడ'ని అంటే ఎలా ఉంటుందో ఆలోచించుకోండి. మీలో మీకు ఎంతో సంతోషం వేస్తుంది కదా. ఆ సంతోషం మీకు మరింత బలం చేకూరుస్తుంది. మీరు ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కొనే శక్తినిస్తుంది. కావాలంటే జీవితంలో అమలు చేసి చూడండి. అంటే మీరు, మీ ఆస్తులు, జీతం ఎవరికో ఇచ్చేయ్యమని చెప్పట్లేదు. మీ స్థాయిలో మీరు ఎకరికైనా ఏదైనా సహాయం చేయవచ్చో ఆలోచించండి. తప్పకుండా మీకూ సహాయపడే స్థోమత ఉంటుంది. డబ్బు లేకపోయినా సరే... దేవుడిచ్చిన కాళ్ళు, చేతులున్నాయి. మంచి, చెడులు ఆలోచించే శక్తి ఉంది. నాలుగు మంచి మాటలు చెప్పడానికి నోరుంది.

కాబట్టి ఏ లాభాపేక్ష లేకుండా ఖాళీ సమయంలో ఇతరులకు సహాయం చేసే నైజాన్ని మీరు అలవర్చుకుంటే మీరు వారి దృష్టిలో దేముడైపోతారు.

అలాగే దయ్యాలు... మనం చాలా సార్లు కొందరిని దయ్యంలా పీక్కుతింటునాడని అంటుండటాన్ని గమనిస్తాం. దయ్యాలున్నాయో, లేవో, కాని అవి మాత్రం మనుషులని పీక్కుతింటాయన్న విషయం మనం మాట్లాడుకునే మాటల్లోనే తెలుస్తున్నది. ఏ విషయంలో అయినా మనం నిర్దయంగా, ఇతరులను బాధపెడితే దాన్ని పీక్కుతినడం అంటారు. కాబట్టి మీరు ఎప్పుడూ దయ్యాల్లా వ్యవహరించవద్దు.

ఇంతేకాదు మనిషిలోని అసూయ, ద్వేషం, ఓర్వలేనితనం, అత్యాశ, కోపం, క్రూరత్వం, భయం, మదం, లోభితనం (పిసినారి తనం) లాంటి వాటినే మనం దయ్యాలని అనుకోవాలి. ఎందుకంటే ఈ గుణాలు వాటికే ఉంటాయి. కాబట్టి మనం దయ్యాల్లా మారదామా?..దేవుడిలా ఉందామా?... మీరే తేల్చుకోండి?... అసలు దేవుడున్నాడా?... దయ్యాలున్నాయా?... అనే ప్రశ్నలోనే జవాబున్నదంటే పోలా... అసలు ఉంటేనే కదా.. ఉన్నాడా? అన్న ప్రశ్న ఉ త్పన్నమయ్యేది. లేకపోతే అసలా అనుమానమే రాదు కదా...

రాముడు, కృష్ణుడు... ఇత్యాది దేవుళ్ళనుకునే రామాయణ, భాగవత కావ్యాల్లోని వారందరూ ఆ యుగంలో మానవులు కాదా... వారూ ఈ భూమి మీదే పుట్టినట్లు ఆనవాళ్ళున్నాయి కదా.. కాని వారినందరిని మనం దేవతల్లా పూజిస్తున్నాం ఎందుకు? అని మీలో మీరు ప్రశ్నించుకుంటే సమాధానం దొరుకుతుంది. మంచి గుణాలుండి, సమాజ హితం కోసం పాటుపడే వారిని మనం దేవుడిగా కొలుస్తున్నాం. మరి మనం ఏ డబ్బులు ఖర్చు పెట్టకుండా నాలుగు

మంచి మాటలు చెప్పి, తీరిక సమయాల్లో నాలుగు మంచి పనులు చేస్తే మనమూ దేవుడిలా మారే అవకాశం వుంది కదా.. మరెందుకు ఆలస్యం.. మీకు దేవుడిగా మారే బదులు, దయ్యంలా మిగలాలని ఉందా?.. కనీసం ప్రయత్నించలేరా?... సమాజహితం కోరలేరా?...ఓ గుడ్డివాడికి దారి చూపలేరా?... ప్రయత్నించండి. మార్గం అదే దొరుకుంది.

## 15. పరోపకారం మిదమ్ శరీరం...

మీరు బజార్లో వెళుతుంటే.. ఎవరో ఫలానా వ్యక్తి తెలుసా? .. వారింటి అడ్రసు చెపుతారా?.. అని అడిగారనుకోండి. మీరు కాస్త ఆగి అతనికి జవాబు చెబుతారా?.. మీలో మీరే జవాబు చెప్పుకోండి. ఈ కాలంలో ఎకరికీ టైం లేదు. హడావుడుగా వెల్తుంటాం. మరి మీకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే మీరు మాత్రం ఇతరులను తిట్టుకుంటారు. మీరు పదో తరగతి పాస్ అయిన తరువాతో లేక ఇంటర్ అయిన తరువాత డిగ్రీ కాలేజిలో చేరడానికో ప్రయత్నాలు చేస్తుంటారు. కాని ఎక్కడ చేరాలి? ఎంత ఫీజుంటుంది? అక్కడ వాతావరణం ఎలా ఉంటుంది? మన స్నేహితులు ఎవరైనా ఉన్నారా? అనే వివారాలు తెలుసుకోవాలని ఎవరో ఒకరిని అడుగుతారు. ఎవరూ మీకు కావాలసిన సమాచారం ఇవ్వలేదనుకోండి. మీ కెలా ఉంటుంది? ఇలాంటి పరిస్థితే ఇంకొకరికీ వస్తే మీరెలాగ ప్రవర్తించారు? ఒకసారి ఆలోచించండి. కాబట్టి మీరు సహాయం చేయకపోతే మీకు సహాయం కోరే హక్కుందా?.. మీరు ఇతరులను నిందించే నైతిక హక్కేలేదు కదా.. అందుకే మీరు మన పెద్దలు చెప్పిన ఓ సూక్తిని గుర్తుంచుకోండి. పరోపకారం మిదం శరీరం లేదా

మానవ సేవే మాధవ సేవ. ఇతరులకు సేవ చేయడానికి ఈ శరీరం ఉంది. రెండోది. మానవులకు చేసే సేవ మాధవుడి (శ్రీకృష్ణుడికి- అంటే దేవుడు)కి చేసే సేవతో సమానమని అర్ధం. సమాజమే దేవాలయం అనుకుంటే, దీన్నే మనం కొంచం అటూ ఇటూగా అందంగా 'సోషల్ రెస్పాన్సిబిలిటీ' అని ఇంగ్లీషులో అంటున్నాం. అంటే 'సామాజిక బాధ్యత'. మనకు సమాజం ఎంతో ఇచ్చింది. మనం సమాజానికెమిచ్చాం? అని ప్రశ్నించుకోవడమన్నమాట. సమాజం అంటే ఏమిటి? మనుషులు. మనుషుల్లో మనమూ భాగమే కదా. అంటే మనకు ఎవరైనా సహాయం చేయాలంటే, మనమూ ఇంకొకరికి చేయాలి కదా.. అది డబ్బు సహాయమే కానవసరం లేదని తెలుసుకోండి. నేనేం సహాయం చేస్తాను? నా దగ్గర డబ్బులు లేవని అనుకోవద్దు మీ వద్ద ఎవరికైన, ఏదైన సహాయం చేయాలని సంకల్పం ఉంటే ఏదో దారి ఉంటుంది. ఆలోచించండి. లేదంటే నన్ను సంప్రదించండి. నేను చెపుతాను. మీకు వీలున్నప్పుడు, ఖాళీ ఉన్నప్పుడు, పైసా అవసరం లేకుండా ఎలా సహాయపవడచ్చో.. వారి దృష్టిలో, మీరూ దేముడెలా కావచ్చో చెపుతాను... ఇంకెందుకు ఆలస్యం.. ఆచరణలో పెట్టండి.

## 16. నిరంతర శ్రమ మీ విజయానికి తొలిమెట్టని తెలుసుకోండి...

ప్రతి ఒక్కరూ నేనది కావాలి.. నేనిది కావాలి... నేను డాక్టరు కావాలి. నేను ఇంజనీరు కావాలి.. అని అనుకుంటారు. చిన్నపిల్లలు కనిపించినప్పుడు పెద్దవాళ్లో, తల్లో, తండ్రో వారిని పెద్దయితే ఏం

కావాలని అనుకుంటున్నావని అడుగుతుంటారు. పిల్లలు తమ ముద్దు ముద్దు మాటలతో పోలీస్ అనో, డాక్టర్ అనో, కలెక్టర్ అనో, సింగరనో జవాబిస్తే, అలాగా అని, మురిసిపోతూ ఆ పిల్లవాడి బుగ్గ గిల్లి సంతోషిస్తారు. కాని ఆ పిల్లవాడిని పోలీస్, సింగర్, డాక్టర్ లేదా కలెక్టర్ కావటానికి ఎలాంటి ప్రయత్నాలు, చర్యలు తీసుకుంటున్నారు? ఒకే రోజు ఎవరూ ఏదీ సాధించలేరు కదా.. ఉదాహరణకు పోలీస్ కావాలంటే విద్యార్హతతో పాటు దేహధారుఢ్యం కూడా ఉండాలి. అందుకు శారీరక వ్యాయామం కావాలి. అలాగే డాక్టర్ కావాలన్న.. కలెక్టర్ కావాలన్నా.. అపారమైన జనరల్ నాలెడ్జి కావాలి. ముఖ్యంగా కష్టపడే తత్త్వం కావాలి. పిల్లల్ని అందుకు తగినట్లుగా తల్లిదండ్రులు తయారుచేయాలి. పిల్లల్లో చదువుతో పాటు పోటీ తత్వం పెరగటానికి ఆటలు ఆడించాలి. కాని ఈ రోజుల్లో ఇంగ్లీషు కాన్వెంట్లలో ఆటస్థలాలే ఉండటంలేదు. సర్కారు బడుల్లో ఆటస్థలాలున్నా పీఈటీలు ఉండరు. మన ప్రభుత్వాలు ఆటలపై కంటే కంప్యూటరు విద్యపైనే శ్రద్ధ చూపిస్తున్నది. ఎన్నో పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేసినా, ఓ ఏడాది తరువాత అవి పనికి రాకుండా పోతున్నాయి. వాటిని మరమ్మత్తులు చేసే వారు లేక దుమ్ము కొట్టుకుపోతున్నాయి. అదలా ఉంటే పదవ తరగతి తరువాత కూడా ఇంటరులో విద్యార్థులను తీర్చి దిద్దటానికి తల్లిదండ్రులు ఆ యా లక్ష్యాలకు తగ్గట్టు ఎవరూ ప్రయత్నించటం లేదు. కారణం చిన్నప్పటి నుంచే ఆ స్ఫూర్తి లేక పోవడమే. ఉదాహరణకు పోలీసు ఉద్యోగానికి శరీర ధారుఢ్యం కావాలి. కాని పిల్లల్లు ఆటల్లో పాల్గొనక పోవడం, పొద్దున్నే లేచి రన్నింగ్ చేయక పోవడం లాంటి ప్రయత్నలోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే సింగర్, ఒకే రోజు ఎవరూ మంచి గాయకులు కాలేరు. దానికి రోజు సాధన చేయాలి. సంగీతం నేర్చుకోవాలి. సంగీతం

నేర్చుకోక పోయినా.. శ్రావ్యంగా పాడలంటే, సాధన చేసి రాగాలాపనను ఒడిసి పట్టుకోవచ్చు. అందుకు మన పెద్దలు సాధనమున పనులు.. సమకూరు ధరలో ... అని అన్నారు. కాబట్టి తమ లక్ష్యాలు ఒకరోజులో నెరవేరలేవని, వాటికి తగ్గట్టు నిరంతర ప్రయత్నం ఉండాలని గ్రహించాలి. ఈ విషయంపై ఓ కథ చెపుతాను. వినండి.

## 17. చిన్నప్పటి నుంచి వినే తాబేలు.. కుందేలు కథే...

తాబేలు, కుందేలు మధ్య పరుగు పందెం పెడతారు. తాబేలు మెల్ల మెల్లగా పోతూ ఉంటుంది. కుందేలు హుషారుగా, వడి వడిగా అడుగులు వేస్తూ పరిగెడుతుంది. ఈ సీన్ చూసిన ఎవరికైనా కుందేలు గెలుస్తుందని అనుకుంటారు. కాని కాస్త దూరం వెళ్ళిన తరవాత తాబేలు చాలా వెనుక బడటంతో, కుందేలు కాస్త సేద తీరి తరువాత వెళ్తాంలే... అనుకుంటుంది. అంతలో దానికి నిద్రొస్తుంది. పడకుని లేచే సరికి కుందేలు లక్షాన్ని చేరుకుని గెలుస్తుంది. కాని ఈ కథలో మనకందరూ చెప్పే నీతి ఏమిటంటే అలసత్వం వద్దని. కాని మనం మరో కోణం లో చూడాలి. తాబేలు గెలవడానికి కారణం దాని నిరంతర శ్రమే. పోటీ ప్రారంభం నుంచి తాబేలు తన శక్తి వంచన లేకుండా పరిగెడూతూనే ఉంది. లక్ష్యం నెరవేరే వరకు ఎలాంటి విశ్రాంతి తీసుకోలేదు. నిరంతరం శ్రమ చేస్తూనే ఉంది. అలాగే పోటీ ప్రారంభంలోనే కుందేలుతో నాకు పోటీనా. నేను పోటీ పడగలనా అని భయపడలేదు. నిరుత్సాహపడలేదు.

ఎందుకంటే కుందేలంటే ఓ ఎథ్లెటిక్ అన్న మాట. పరగెట్టడంలో ప్రొఫెసనల్. తాబేలేమో వికలాంగురాలు. పొట్టి కాళ్ళు, బరువైన శరీరం. పోటీ అనేది సమ ఉజ్జీల మధ్య జరగాలి. కాని మా ఇద్దరి

మధ్య పోటీ పెట్టడంలో ఔచిత్యమే లేదు. అని వెనెకడుగు వేయలేదు. ప్రయత్నం చేస్తే పోయేదేముంది. అనుభవమొస్తుంది అని అనుకుంది. కాని విజయం సాధించింది. విజయం వరించాలంటే నిరంతర శ్రమే ఏకైక మార్గం అని గ్రహించాలి.

## 18. ఎదుటి వారిని తక్కువగా అంచనా వేయకండి...

మరొకటి ..కుందేలు లా శత్రువును తక్కువ అంచనా వేయవద్దు. ఇక్కడ కుందేలు ఓటమికి తాబేలు కారణం కాదు. ఈ ప్రపంచంలో ఎవరూ ఎవరిని ఓడించలేరని గ్రహించాలి. ఎవరి ఓటమికి వారే కారకులు. అది తెలియక మనం ఓటమికి ఎన్నో కారణాలు వెతుకుతుంటాం. కాని అది తప్పని తెలుసుకున్న వారు విజయానికి ఓ అడుగు చేరువైనట్లే.

## 19. మీకు మీరే శత్రువు... మీ అభివృద్ధికి మీరే అడ్డు కావద్దు...

నిజానికి మనకి మనమే శత్రువులమంటే ఎవరూ ఒప్పుకోరు. కాని నిజం ఇదే. ఎవరూ ఎవరిని ఓడించలేరు. యుద్ధంలో మనల్ని ఓడించే శక్తి ఇతరులెవరికీ లేనప్పుడు, ఒకవేళ ఓడిపోతే మీకు మీరే కారణమే కదా. అలాంటప్పుడు ఆ శత్రువు మీరే కదా. ఈ నిజాన్ని ఎందుకు గ్రహించరు. మీ శత్రువు మీలోనే ఉన్నారు. మీ వెన్నంటే నీడలానే ఉన్నారు. మీరు ఏ పని చేసినా మీ శరీరం వారిస్తూనే ఉంటుంది. లేదంటే మీ బుద్ధి మిమ్మల్ని వక్ర మార్గాన్ని పట్టిస్తుంది. ఆ

విషయాన్ని మీరు తెలుసుకోగలిగితే మీరు ఎందులోనూ ఓడిపోరు. అనుకున్నది సాధించినట్లే. మీ మనసొకటి చెప్తే, మీ మైండొకటి (మెదడొకటి) చెబుతుంది. మీ రెవరిమాట వింటారు. ఉదాహరణకు మీరు రోడ్డు మీద పోతుంటారు. ఓ పది రూపాయల నోటు అక్కడ పడి ఉంటుంది. అటూ ఇటూ చూస్తారు. అక్కడ ఎవరైనా ఉ న్నారా?... అని... ఎందుకంటే ఆ నోటు ఎవరిదై ఉంటుంది?. నోటు పడేసుకున్న వారు ఎవరైనా అక్కడున్నారా? ... ఎవరూ లేక పోతే తీసుకుని జేబులో పెట్టుకుంటారు. ఒకవేళ ఎవరైనా కనబడితే నోటు మీదా సార్? అని అడుగుతారు. దాన్ని వారికిచ్చేస్తారు. కాని ఆ నోటు అయిదు వందలో, వేయిదో అయితే...మీ మనసు.. 'దాన్ని తీసుకుని జేబులో పెట్టుకో' అని చెబుతుంది. 'ఎవరైనా అడిగితే చూద్దాంలే' అని అనిపిస్తుంది. మెల్లగా అటూ ఇటూ చూసి ఆ నోటును జేబులో పెట్టుకుంటారు.

ఆ తరువాత ఎవరైనా వచ్చి అడిగినా మీరు 'నీదని ఏం గ్యారంటీ?' అని ప్రశ్నిస్తారంటే అతిశయోక్తి కాదు. అంటే డబ్బులపై ఉన్న ప్రేమే మిమ్మల్ని అలా మాట్లాడిస్తుంది. పది రూపాయల నోటు కనపడ్డప్పుడు 'పరుల సొమ్ము మన కెందుకు' అన్న 'నైతిక విలువల'ను పాటించాలన్న మనసే, వేయి రూపాయల నోటు కనిపించగానే మారిపోయింది. అందుకే మన మనసు మన ఆధీనంలో ఉండదు. అది 'పాదరసం' లా ఉంటుంది. దాన్ని పట్టుకోవడం ఎవరి తరమూ కాదు. అలాగే 'గాలి' కంటే వేగంగా పరిగెడుతుంది. అందుకే మన పెద్దలు మనసును నిగ్రహించుకోవడానికి ఆధ్యాత్మిక విధానాలని మార్గాలుగా చూపారు.

## 20. శరీరంపట్ల కఠినంగా ప్రవర్తించండి...

లక్ష్యాన్ని చేరుకోవాలంటే మీరెప్పుడూ మిమ్మల్ని మీరు శిక్షించుకోవాలి. అంటే కఠినంగా వ్యవహరించాలి. మీరు మీ ఇంట్లో చిన్న పిల్లలకు ఏదైనా పాఠం చెప్తున్నారనుకోండి. 15 వ ఎక్కం ఒప్పచెప్పమని అన్నారనుకోండి. అది రాక పోతే, మీరు వెంటనే దాన్ని 10 సార్లు రాసుకుని రమ్మంటారు. కాని ఆ చిన్న పిల్లవాడు, ఇప్పుడా? అన్నట్లు ముఖం పెడతాడు. కాని మీరు నిర్దయగా ఇప్పుడు రాయాల్సిందే' అని ఆర్డరు వేస్తారు. ఆ పిల్లవాడు 'కష్టంతో రాస్తాడు'. ఎందుకంటే ఆ పిల్లవాడికి వెంటనే వెళ్ళి ఆడుకోవాలని ఉంటుంది. 15 వ ఎక్కం 10 సార్లు రాయాలా?.. ఆ తరువాత రేపు రాయవచ్చు అనుకుంటాడు. కాని మీరు కఠినంగా మాట్లాడటంతో తప్పదని రాస్తాడు. ఇదే సంఘటన మీకు వర్తించుకుని చూడండి. మీరు ఓ పాఠం చదువుతున్నారనుకోండి. ఓ లెక్క చేస్తున్నారనుకోండి. అది రాక పోతే ఎలాగైనా దాన్ని సాధించాలని అనుకోకుండా.. రేపు చూద్దాంలే అని వెళ్ళిపోతారు. పిల్లవాడికో రూలు.. మీకో రూలా?.. ఎందుకంటే మీ ఇష్టానికి వ్యతిరేకంగా పనిచేయరు. మీ శరీరాన్ని మీరు కష్టపెట్టుకోరు. అదే ఇంకొకరితో అయితే మరోలా ప్రవర్తిస్తారు. మన శరీరం సుఖం కోరుకుంటుంది. మన మెదడు చేయాలనుకున్నా... మన మనసు దాన్ని రేపటికి వాయిదా వేయిస్తుంది. అందుకే మహాత్మా గాంధీ 'రేపటి పని ఇవ్వాళే చెయ్, ఇవ్వాల్టి పని ఇప్పుడే చెయ్' అని అన్నారు.

## 21. బి పాజిటివ్...

ఏ పనిలో అయినా విజయం సాధించాలంటే ముందు ఆ

విషయంపై పాజిటివ్ (సకారాత్మకం) గా ఆలోచించాలి. నేనెందుకు పూర్తి చేయలేను? అని ఎవరికి వారు ప్రశ్నించుకోవాలి. ఆ పనికి పూర్తిచేయడం నాతో కాదా?... అని ప్రశ్నించుకోవాలి. లేదు అని సమాధానం చెప్పుకోవాలంటే మనకే కొంచెం చిన్నతనంగా ఉంటుంది. అదే పది మంది ముందు 'నాకు చేతకాదు. నేను అ పని చేయలేను' అని చెప్పి చూడండి. ఇంకెంత చిన్న తనంగా ఉంటుందో? ఇక్కడే మనం ఆ విషయాన్ని 'ఛాలెంజి' గా తీసుకోవాలి. నేనెందుకు చేయలేను? అని అనుకోవాలి. ఆ తరువాత 'తప్పకుండా చేయగలను' అని అనుకోవాలి. అసలు పని చేయక ముందే 'చేయలేను' అని అనుకుని చేయగలగాలంటే ఏం చేయాలి? అని జవాబు చెప్పుకోవాలి. చేయకపోలేక పోవడానికి ఏం కారణాలున్నాయని ప్రశ్నించుకోండి. నిజంగా ఆ పని పూర్తిచేయడానికి మీకున్న మైనస్ పాయింట్లేమిటో ఓ కాయితం మీద రాసుకోండి. ఆ లోపాలను అధిగమించాలంటే మీరే చెయ్యాలో కాయితం పై స్పష్టంగా రాసుకోండి. దానికి పట్టే సమయాన్ని కూడా రాయండి. నిజంగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేట్లైతే, మిమ్మల్ని మీరు అభిమానించి, మీ అభిప్రాయాల్ని మీరు గౌరవించుకునేవారే అయితే, మీరెప్పుడూ ఓటమిని అంగీకరించరు. అలాగే మీరు ఎప్పుడూ విజయం సాధించాలంటే మీరు కీడెంచి మేలెంచాలన్న సామెతను కొంత మార్చుకుని, లోపాలనెంచుకుని ఆ తరువాతే మీకున్న సానుకూల పరిణామాలను పరిగణించుకోండి. ఆ తరువాత లోపాలను అనుకూలంగా ఎలా మార్చుకోవాలన్న విషయం పై ధ్యాస పెట్టండి. పక్కా ప్రణాళికతో పనిచేయండి. కాస్త లేటయినా విజయం నాదేలే అన్న ధీమాతో పనిచేయండి. అయితే

విజయం నాదే అనుకున్నప్పుడు మీకు వేయి ఏనుగుల బలమొస్తుంది. అప్పుడు నిర్ధారిత సమయంలో పూర్తి చెయ్యడమెలా? అని ఆలోచిస్తే మీ పని సులువవుతుంది.

## 22. ఫెయిల్యూర్ కి కారణం ఎక్కడుందో వెతికి పట్టుకోండి...

ప్రతి ఒక్కరూ సక్సెస్ అయిన వారి గురించి తెలుసుకుంటూ ఉంటారు. సామాన్యంగా మన పెద్దలు సక్సెస్ అయిన వారు ఎలా కష్టపడ్డారు. ఎంత కష్టపడ్డారు అన్న విషయాలను చెపుతూ ఉంటారు. కాని నా దృష్టిలో 'సక్సెస్' సాధించడానికి పిల్లల్ని 'మోటివేట్' చేయడానికి 'ఫెయిల్యూర్' కి కారణాలు తెలుసుకోవడం ఎంతో అవసరం. ఉదాహరణకు ఆల్ ఇండియా సర్వీస్ పరీక్షల రిజల్ట్స్ రాగానే పత్రికల్లో కాని టీవీల్లో కాని సక్సెస్ సాధించిన వారి ఇంటర్వ్యూ చూపిస్తుంటారు. వారు నేనలా కష్టపడ్డాను, వారు సహాయం చేశారు.. ఇలాంటివి చెప్తారు. కాని ఈ ప్రపంచంలో కష్టపడకుండా ఏదీ రాదు. అందరూ కష్టపడతారు. కాని ఓ పద్ధతి ప్రకారం కష్టపడితే లక్ష్యం సునాయాసంగా చేరవచ్చు. అలాగే విజయ గాథల కంటే ఓటమికి గల కాణాలు ఎక్కువగా వినాలి. వారి అనుభవంతో వారు చేసిన తప్పులు తిరిగి చేయకుండా ప్రణాళిక ప్రకారం పనిచేస్తే విజయం మరింత సునాయాసంగా అందుకోవచ్చు. ఎందుకంటే ఓడిపోయిన వారికి ఓ బంగారు అవకాశాన్ని చేజార్చుకున్న కసి ఉంటుంది. అనుభవ పూర్వకంగా లోటుపాట్లు తెలుసుకుని ఉంటాడు. కాబట్టి అతను చెప్పే విషయాలే విజయానికి మరింత ఉపయోగ పడతాయి.

## 23. సంతోషమే సగం బలం...

జీవితంలో 'సక్సెస్' కావాలంటే ముందు సంతోషంగా ఉండటం నేర్చుకోవాలి. 'సంతోషమే సగం బలమనే' సామెత అక్షరాల నిజం. నీరసంగా, నిరాశగా ఉంటే అసలు అనుకున్న పనులు చేయాలన్న ఆలోచనలను అమలు చేయడం చాల కష్టం. ఉదాహరణకు పండగ రోజు మీరు చాలా సంతోషంగా కనిపిస్తుంటారు. అంతే కాకుండా ఆ రోజు అందంగా కూడా కనిపిస్తారు. అంటే సంతోషంగా ఉంటే మనిషి మరింత హుషారుగా ఉంటారు. కాబట్టి జీవితంలో అనుకున్నది సాధించాలంటే మీరు సంతోషంగా ఉండండి. ఇతరులతో కలివిడిగా మెలగండి. జోవియల్ (సంతోషం) గా ఉంటే నిరాశ, నిస్పృహ మీ చెంతకు రావాలంటనే కొంచెం ఆలోచిస్తాయి.

## 24. పైసా జిస్ కే పాస్ హై దునియా ఉస్ కి దాస్ హై...

జీవితంలో డబ్బుకు చాలా ప్రాధాన్యముందన్న విషయం ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలి. ఓ హింది సినిమా పాట.. 'పైసా జిస్ కే పాస్ హై, దునియా ఉస్ కి దాస్ హై, బాకీ సబ్ బక్వాస్ హై'... అంటూ డబ్బు ప్రాధాన్యం తెలుపుతుంది. నిజంగా డబ్బు జీవితానికి అవసరమైనదే. మనం పుట్టిన దగ్గర నుంచి చచ్చే వరకు డబ్బు కావాలి. కాని కొన్ని సార్లు డబ్బున్నా మనకు కావాలసింది కొనుక్కోలేం. అన్ని సార్లు డబ్బుతో సాధించలేం అన్నది ఎంత నిజమో, డబ్బులేనిదే ఏమీ సాధించలేమన్నది కూడా అంతే ముఖ్యం. కాదు అంత కన్నా ఎక్కువే. అంతే కాదు డబ్బు అవసరం లేకపోయినా డబ్బు మన వద్ద లేదన్న ఆలోచన మనల్ని మరింత ఆందోళనకు గురిచేస్తుంది. ఉదాహరణ మీరు జేబులో కేవలం పది రూపాయలు పెట్టికుని బజారుకు

వెళ్ళండి. ఇంట్లోనే మీరు ఓ అయిదు రూపాయల వస్తువు కొనుక్కుని రావాలని నిశ్చయించుకోండి. కాని ఆ వస్తువు కొనడానికని షాపుకు వెళ్ళడానికి మధ్యలో, ఓ రెండుసార్లయినా ఆ 'పది రూపాయలనోటు జేబులో ఉందా? లేక పడిపోయిందా?' అన్న అనుమానం వస్తుంది. అప్రయత్నంగానే మీ చేయి జేబువైపు పోతుంది. నోటుందా? లేదా? అన్న విషయం చూసుకుంటారు. అంతేకాదు ఈ 'నోటు పోతే ఎలా?'.. అన్న ఆంధోళన మనసులో పుడుతుంది. పది రూపాయలు పడి పోతే మీరేం దరిద్రులైతారని కాదు. కాని తిరిగి ఆ పదిరూపాయలకోసం మళ్ళీ ఇంటికి వెళ్ళాలనో, లేదా బజార్లో డబ్బులవసరమైతే ఎలాగని మీ మనసు పరి పరి విధాలుగా ఆలోచిస్తుంది. అంటే మనకు డబ్బు అప్పుడు అర్జంటుగా అవసరం లేకపోయినా, డబ్బులు లేవన్న ఆలోచనే ఎక్కువగా బాధిస్తుంది. అందుకే ఎప్పుడూ జేబులో అవసరానికన్నా ఎక్కువే డబ్బులు ఉంచుకోవాలి. అలాగే ఎప్పుడూ మనం సామన్యంగా ఎంత డబ్బులు అవసరమవుతాయో, వాటి కన్నా ఎక్కువే ఉంచుకుంటే ఆందోళన ఉండదు. అప్పుడు ఆరోగ్యమే కాదు, మొఖం కూడా అందంగా కనిపిస్తుంది. దీనికి ఓ సూత్రాన్ని అమలు చేయాలి. అవసరాలకంటే ఎక్కువ డబ్బులు సంపాదించాలి. లేదా ఖర్చులైనా తక్కువ చేసుకోవాలి. దాంతో మనకు డబ్బులు లేవన్న బాధ తగ్గుతుంది. దుబారా తక్కువ చేస్తే మనం పొదుపు (సేవింగ్) చేసినట్లే.

## 25. కొత్త వారితో కలవండి.. బిడియం పొగుట్టుకోండి...

చాలా మంది కొత్త వారితో ముభావంగా ఉంటారు. అంత

తొందరగా కలిసి పోరు. వారితో మాట్లాడాలంటే ధైర్యం సరిపోదు. ఇలాంటి వారిని బడియస్తులంటారు. ఇలాంటి యువకులు ఇంటర్వ్యూల్లో సరిగా సమాధానాలు చెప్పలేక పోతారు. నిజానికి వీరు ఒక సారి పరిచయమైతే అద్భుతంగా వారితో కలిసిపోతారు. అంటే వారిని స్నేహితులుగానో, తెలుసున్న వారుగా భావిస్తే ఆ బిడియం పోతుంది. ఇలాంటి అలవాటు మీకు చిన్నపిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుంది. పిల్లలు కొత్తవారెవరైనా మీ పేరేంటి? అని అడగ్గానే తుర్రుమంటూ వారి అమ్మ దగ్గరకో, నాన్న దగ్గరకు వెళ్ళిపోతారు. కాని రెండు మూడు సార్లు వారిని దగ్గరకు తీసుకుని చాక్లెట్టో, మరొకటో కొనిచ్చిన తరువాత మీ తో మంచిగా మాట్లాడతారు. పిల్లలైతే ఓ.కే. అనుకోండి. పెద్దల్లో కూడా ఇలాంటి వారుంటారంటే అతిశయక్తి లేదు. విద్యార్థులు ముఖ్యంగా ఈ అలవాటు మార్చుకోవాలంటే ఎప్పటి కప్పుడు కొత్తవారితో కలిసి మాట్లాడుతుండాలి. వారితో వివిధ విషయాలపై మాట్లాడాలి. ఇలా మాట్లాడటం ప్రాక్టీస్ చేస్తే మీరు ఇంటర్వ్యూలను సునాయాసంగా ఎదుర్కోవచ్చు.

## 26. పరీక్షల ముందు ఎలా ఉండాలి...

ఏడాదింతా చదివిన తరువాత, పరీక్షలనగానే చాలా మంది విద్యార్థులు భయపడతారు. హడావుడి పడతారు. పరీక్షల తారీఖు దగ్గర పడుతుంటే భయంతో రాత్రీ, పగలూ చదువుతారు. కాని విద్యార్థులు ఇలాంటి వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ఏడాదంతా చదివిన తరువాత పరీక్ష రాయాలంటే నాకెందుకు భయం అని తనకు తాను ప్రశ్నించుకోవాలి. అలాగే పరీక్షలు ఇక కొద్ది రోజులకు జరుగుతాయనుకునే ముందు, మీకు సరిగ్గా రాని, లేదా కష్టంగా

అనిపించే పాఠాలను, ఓ పేపర్ పై రాసుకోవాలి. వాటిని ఓ క్రమ పద్ధతిలో రివిజన్ చేసుకోవాలి. అంతే కాకుండా ముఖ్యంగా పరీక్షల ముందు ఎలాంటి దుడుకు పనులు చేయవద్దు. అంటే జంపింగులు, రన్నింగ్ రేసులు, స్పీడ్‌గా బైకులు నడపడాలు లాంటివి.

ఎందుకంటే అనుకోని సంఘటనలు జరిగి కాలో, చెయ్యో విరిగితే, ట్రీట్‌మెంట్ కి హాస్పటల్లో ఉంటే ఏడాదంతా కష్టపడి చదివింది నీళ్ళలో వేసిన పన్నీరౌతుంది. కాబట్టి విద్యార్థులందరూ పరీక్షలముందు చాలా జాగ్రత్తగా ఉండాలి. దుందుడుకు పనులు తగ్గించుకోవటలమే కాకుండా గొడవలకీ దూరంగా ఉండాలి. అంతేకాకుండా ఆహార పానియాల సేవనంలో కూడా కొంచెం శ్రద్ధ వహించాలి. పరీక్షలకు ముందు జ్వరం వచ్చినా, ఏడాదంతా పడ్డ కష్టం నిరుపయోగమవుతుందన్న విషయం గుర్తుంచుకోవాలి. అలాగే పరీక్షలకు పదిరోజుల ముందు ఓ రోజు హాయిగా ఫ్రెండ్స్ తో రోజంతా ఎంజాయి చేయండి. ఇష్టమైన సినిమాకి పోండి. లేదా కుటుంబ సభ్యులతో ఎటైనా టూరు వెళ్ళి రండి. కాని, ఆ తరువాత పరీక్షలు రేపు ప్రారంభమైతాయనే వరకు ఓ క్రమ ఫ్ధతిలో చదవండి. పరీక్ష ముందురోజు మీ కిష్టమైన గుడికో, లేదా ఇష్టమైన వ్యక్తులతో మాట్లాడండి. తెల్లారితే పరీక్ష ఉందనగా రాత్రి, రోజూ కంటే తొందరగా పడుకుని, ఉదయాన్నే లేవండి. కాకపోతే ప్రశాంతంగా టిఫిన్ తిని, పరీక్షహాలుకు వెళ్ళండి. ఏం రాస్తానో? మార్కులు ఎన్ని వస్తాయో? అన్న ఆందోళన పెట్టుకోకండి. ఎందుకంటే, ఏడాదంతా కష్టపడ్డా రాని చదువు ఒక రోజులో ఏం వస్తుంది. ఏమీ రాదు. అలాంటప్పుడు ఆ ఒక్క పూట చదివితే లాభం లేనపుడు. వచ్చిన దాన్ని ఆందోళనతో మరచిపోయేట్లు ప్రవర్తిస్తే లాభమేంటి. అలాగే పరీక్ష హాలులోకి పోగానే

ప్రశ్నాపత్రం తీసుకోంగానే ముందు ఆసాంతం చదవండి. ఆ తరువాత చాలా బాగా గుర్తున్నవి గుర్తించి, ఒకటి తరువాత ఒకటి రాయండి. ఈ లోపు కొంచెం, కొంచెం గుర్తున్నవనుకున్న ప్రశ్నలకు జవాబు గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి.

ఆఖరుకు మీకు అసలు రావని, ఏవైతే అనుకుంటారో, ఆ ప్రశ్నలను రాయడానికి ప్రయత్నించండి. అలాంటప్పుడు మీకు సమయం సరిపోదన్న సమస్య ఉత్పన్నం కాదు. అదే, ముందుగా బాగా గుర్తులేని, రాని ప్రశ్నలు రాస్తే, వాటి గురించి ఆలోచించడంలోనే సమయం గడిచిపోతుంది. విలువైన పరీక్ష సమయం నిరుపయోగమైతుంది. ఆ తరువాత రాద్దామంటే సమయం మిగలదు. దాంతో వచ్చిన ప్రశ్నలకూ జవాబు రాయలేని పరిస్థితి ఎదురవుతుంది. అంతేకాదు ఎన్ని మార్కులొస్తాయో అన్న విషయంపై కూడా ఎక్కువగా ఆలోచించకండి. అనవసరంగా ఆందోళనతో వచ్చిన జవాబులనూ మరిచిపోతారు. కాబట్టి ఓ క్రమ పద్దతిలో పరీక్షలకు ప్రిపేర్ అయితే, ఆందోళనే మీ దరి చేరదు.

## 27. డిజైర్ - టార్గెట్.. రెండూ ఒకటే కావాలి...

ముందుగా మనం 'డిజైర్' అంటే ఏమిటి? 'టార్గెట్' అంటే ఏమిటి? అని తెలుసుకోవాలి. వాటి మధ్య ఉన్న వ్యత్యాసం తెలిస్తే మన పని మరింత సులువవుతుంది. మనకు ఇష్టమైతే ఎంత కష్టమైనా భరిస్తాం. ఉదాహరణకు మనకు సినిమాకు పోవాలని ఉంటుంది. సమయం లేకపోయినా తొందర తొందరగా తయారై వెళ్తాం. అలాగే వెళ్ళటానికి ఎలాంటి వాహనం లేకపోయినా, నడిచి పోతాం. అంటే ఎలాగైనా సినియా చూడాలన్న కోరిక బలంగా ఉండటమే. అంటే

ఇష్టమైతే ఎంతటి కష్టమైనా సునాయాసంగా భరిస్తాం. అదే వేరే పని చేయాలంటే ఉదాహరణకు బజారుకు వెళ్ళి ఏదైనా సామాను తేవాలని అమ్మ చెపితే, బండి లేకపోతే 'రేపు పోతాలే'.. అని చెపుతారు. అలాగే జీవితంలో ఏ విషయంలోనైనా మనకిష్టమైన పనిని కష్టమైనా చేయడానికి వెనుకాడం. అలాంటప్పుడు విద్యార్థులు తమ టార్గెట్ సాధించడానికి ఇష్టంగా చేయాలి తప్ప కష్టంగా కాదు. కొద్ది రోజులు కష్ట పడితే ఆ తరువాత అంతా సంతోషమే.

ఉదాహరణకు మీరు ఉద్యోగం చేసేది ముప్పై సంవత్సారాలనుకోండి. ప్రతి పదేళ్లోకోసారి ప్రమోషన్ వస్తుందనుకోండి. అంటే మీరు జీవితంలో 3 సార్లు ప్రమోషన్ పొందుతారు. మీరు లటెండరుగా ఓ గవర్నమెంటు ఆఫీసులో ఉద్యోగంలో చేరారనుకోండి. మీరు ఆ తరువాత రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, తరూవాత ఎంఆం.ఓ. నో లేక ఎంపిడీఓ నో అవుతారునుకోండి. అలాంటప్పుడు మీరు డైరెక్టుగా ఎంఆర్ఓ గానో, ఎంపిడీఓ గానో ఉద్యోగంలో చేరితే ఏ పదవిలో రిటైరైతారో ఆలోచించండి. తెలిసి తెలిసి జీవితం ప్రారంభంలో ఎవరూ అటెండరు ఉద్యోగంలో చేరటానికి ఇష్టపడరు. దీనికి ఎవరూ అతీతులు కారు. మీరూ, నేను కూడా. అలాంటప్పుడు అవకాశం ఉన్నప్పుడు మనం అటెండరు కంటే నేరుగా ఆఫీసరు పదవిలో చేరాలనుకుంటాం కదా. మరి దానికి మనం ఏ చేయ్యాలి. ఏదీ ఉత్తగా రాదని తెలుసుకున్నాం. సరియైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటేనే సరైన ఫలితాలు పొందుతాం. చదువుకునే సమయంలో కష్టపడకుండా ఆకతాయిలా తిరిగి విలువైన జీవితాన్ని పోగొట్టు కుంటారో, కష్టపడి తమ లక్ష్యాన్ని చేరుకుంటారో మీరే నిర్ణయం తీసుకోండి.

## 28. రోజూ పేపర్ చదవండి..

## కొత్త విషయాలు తెలుసుకోండి...

ఈ రోజుల్లో ప్రయివేటు కళాశాలలు పెరిగిపోవటంతో ప్రతి విద్యార్థి మంచి మార్కులతోనే పాస్ అవుతున్నారు. పది పదిహేనేళ్ళ క్రింద విద్యార్థుల మార్కులను పరీక్షించి చూస్తే టాప్ స్టూడెంట్ ఎవరేజి మార్కులు 70 దాటేవి కావు. కాని ఈ రోజుల్లో 95 నుండి 98 మార్కులు వస్తున్నాయి. అయితే ఈ విద్యార్థులకు జనరల్ నాలెడ్జి తక్కువగా ఉంటున్నది. కేవలం పుస్తకాల పురుగుల్లా చదివితే జనరల్ నాలెడ్జి రాదు.. అంతే కాకుండా జనరల్ నాలెడ్జి అనేది ఓ నెల పుస్తకాలను బట్టీ పడితే కూడా రాదన్న విషయం తెలుసుకోవాలి విద్యర్థులందరూ రోజూ పేపర్ చదవడం ఒక డ్యూటీ గా పెట్టుకోవాలి. ఇవ్వాళ చదివిన విషయం మీకు ఏడాదైన తరువాత పనికొస్తుంది. ఆ విషయం ఏడాది తరువాత మొత్తంగా గుర్తులేకున్నా లీలగా కొంత గుర్తున్నా, ఆ తరువాత చదివితే గుర్తుండిపోతుంది. కాబట్టి పత్రికలు చదవటం ఓ అలవాటుగా మార్చుకోండి.

## 29.ఇంగ్లీషు రావాలంటే రేడియో వినండి...

అలాగే ప్రతివిధ్యార్థికి ఇంగ్లీషు గడా గడా మాట్లాడాలని ఉంటుంది. కాని బిడియంతో మాట్లాడలేకపోతాడు. ఈ రోజుల్లో ఉద్యోగం పొందాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా ఉన్నాయని పరీక్షిస్తున్నారు. కమ్యూనికేషన్ అంటే మీరు వేరే వాళ్ళకు విషయాన్ని తెలియజెప్పడం. మీరు విషయాన్ని ఎదుటి వారితో ఎలా చెబుతారని, ఎంత స్పష్టంగా చెప్పగలుగుతారన్నదే చూస్తారు. దీనికి మీకు భాషపై పట్టు కావాలి. భాషను వాడటంలో నైపుణ్యం కావాలి. స్కిల్స్ అంటే

నైపుణ్యమే. అంటే మీరు అవతలివారితో మాటల్లో లేక వ్రాత పూర్వకంగా చెప్పే నైపుణ్యమే కమ్యూనికేషన్ స్కిల్స్ అన్న విషయం తెలుసుకోండి. చాలా మంది విద్యార్థులు డిగ్రీలు చదివిన తరువాతో, బి.టెక్ పూర్తయిన తరువాతో ఉద్యోగాలకు జరిగిన ఇంటర్వ్యూల్లో ఫెయిల్ అయిన తరువాత ఈ విషయాన్ని గ్రహించి ఇంగ్లీష్ స్పోకేన్ ఇంగ్లీషు క్లాసుల్లో జాయిన్ అవుతారు. కాని అప్పటికే వారిలో వారికి ఇంగ్లీషు రాదన్న విషయం మనసులో ఫిక్స్ అయి ఉంటుంది. దాంతో వారు ఇంగ్లీషు మాట్లాడటంలో అంత తొందరగా ప్రావీణ్యం సంపాదించలేరు. ఓ సర్వే ప్రకారం మన దేశంలో మనం ఇంగ్లీషు పండితులనుకునే వారందరికీ సగటున 700 ల ఇంగ్లీషు పదాలకంటే ఎక్కువ రావట. చాలా మంది గలా గలా ఇంగ్లీషు మాట్లాడే వారందరూ చాలా సింపుల్ ఇంగ్లీషు పదాలే వాడతారు. విడి విడిగా చూస్తే వాటి అర్థాలు చాలా మందికి తెలిసినా వాటిని మాటల్లో వ్యక్తపరచాలంటే భయపడుతుంటారు. ఈ భయం పోవాలంటే ముందుగా విద్యార్థులు రేడియోలో ఇంగ్లీషు వార్తలు వినడం అలవాటు చేసుకోవాలి. ఆ తరువాత వచ్చే తెలుగు (లేక ఇతర మాతృ భాష ఏదైనా సరే) లో వార్తలూ వినాలి. చాలా వరకు ఇంగ్లీషు పదాలు ఎలా వాడారన్న విషయం తెలిసి పోతుంది. అవసరం లేకపోయినా ఫ్రెండ్స్‌తో ఇంగ్లీషులో మాట్లాడాలి. ఓ ఆర్నెల్లు విధిగా ఇలా చేస్తే ప్రతి ఒక్కరూ ఇంగ్లీషులో ప్రావీణ్యత సంపాదించేస్తారు. ఇంకా మొదట్లో చిన్న, చిన్న కథలు ఇంగ్లీషులో చదివి అర్థం చేసుకోవాలి. అంతే కాదు మనకిష్టమైన వార్తలు, అవి సినిమా వార్తలయినా సరే ఇంగ్లీషు పేపరు చదివి తెలుసుకుంటే, మీ విజయాన్ని ఎవరూ ఆపలేరు. కాని ఒక్క రోజులో మీరు ఇంగ్లీషు మాట్లాడలేరన్న

విషయం తెలుసుకోండి. కాని సంకల్పం బలంగా ఉంటే సాధించలేనిది ఏదీ లేదన్న విషయం తెలుసుకోండి.

## 30. పడుకునే ముందు రోజుకో గంటైనా పుస్తకం చదవటం అలవాటుగా మార్చుకోండి.

టీవీలు వచ్చిన తరువాత విద్యార్థుల్లో పుస్తకాలు చదివే అలవాటు తగ్గిపోయింది. విద్యార్థులకే కాదు, పెద్దలూ పుస్తకాలు చదవట్లేదు. ఒకానొక రోజుల్లో అంటే స్వాతంత్రోద్యమ కాలంలో పుస్తకాలు చదవటం ఓ ఉద్యమంలా సాగింది. పుస్తకాలు చదవటమే కాదు లైబ్రరీల ఏర్పాటు కూడా ఓ ఉద్యమంగానే సాగిందంటే అతిశయోక్తి కాదు. కాని ఈ రోజుల్లో విద్యార్థులు పాఠ్య పుస్తకాలు చదవాలంటేనే కష్టపడి పోతున్నారు. కాని చిన్న పిల్లలు కనీసం కథల పుస్తకాలు కూడా చదవట్లేదు. అంతే కాదు చాలా మంది పిల్లలు చూసి కూడా గడా గడా చదవలేక పోతున్నారు. పూర్తిగా పిల్లలే కాదు. పెద్దలు, ఉపాధ్యాయులు కూడా. కానీ ఈ విషయాన్ని ఎవరూ ఒప్పుకోరు. పదవ తరగతి పిల్లలకూ ఇంగ్లీషులోని 'ఏఎజు' ని 'ద' అని, 'ది' అని ఎప్పుడు ఉచ్చరించాలో తెలియదంటే, ఎవరూ నమ్మరు. దానికి కారణం క్లాసులో ఏ విద్యార్థీ గట్టిగా పాఠాలు చదివితే కదా. ఉపాధ్యాయులు వారితో చదివిస్తే కదా. కనీసం ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో విద్యార్థులైనా పుస్తకాలు చదవటం ఓ హాబీగా చేసుకుని, టీ.వీ.లకు అతుక్కుపోయే అలవాటునుంచి మానుకోవాలి. టీ.వీ. ని నిజంగా ఇడియట్ బాక్స్ అంటారు. ఆధునిక యుగంలో 'టెక్నాలజీ' తెచ్చిన మార్పులు, మన అభివృద్ధికి ఆధారం కావాలి కాని మనల్ని అధ: పాతాలానికి తొక్కటానికి ఉపయోగ పడకూడదు. దాన్ని ప్రతి విద్యార్థీ గ్రహించాలి. టీ.వీ.లో

సినిమాలు చూడండి. కాని టీ.వీ చూస్తూ కాలక్షేపం చేయకండి. విలువైన సమయాన్ని వృధా చేసుకోకండి. వృధా అయ్యేది మీ విలువైన జీవితంలోని విలువైన సమయమని గమనించండి. మీరు జీవితంలో స్థిరపడిన తరువాత ఎంత సేపు కావాలంటే అంత సేపు సినిమాలే చూడండి. అప్పుడు మిమ్మల్ని కాదనే వారే ఉండరు కదా.

## 31. సినిమాలకీ, ఎంటర్‌టైన్మెంట్‌కు సమయం కేటాయించండి.

ఎప్పుడూ చదువూ, చదువూ అంటే మేం ఎప్పుడు ఎంజాయి చెయ్యాలి అని అడుగుతారు. కొందరు విద్యార్థులు. అవును నిజమే ఎంజాయి చేయవద్దని ఎవరూ అనరు. కాని మీకు ఇష్టమైనవి సినిమాలే అయితే ఇష్టంగానే సినిమాలు చూడండి. సినిమాలు చూడడానికి వారానికి ఓ రోజో, నెలకో రోజో,.. సమయం కేటాయించుకోండి. మీరు కావాలంటే ఆ రోజంతా నాలుగైదు వరుసగా సినిమాలు చూడండి. ఆ తరువాత మాత్రం ఖచ్చితంగా రోజు వారి టైం టేబుల్ ప్రకారం తమ లక్ష్యాన్ని పూర్తి చేయడానికి కష్ట పడండి.

## 32. మీ జీవితంలో మీరు సాధించడానికి ఎంతో సమయం ఉండదు...

ఇప్పటి లెక్కల ప్రకారం మనిషి సగటు జీవితం 65 సంవత్సరాలు. అందులో సగం జీవితం మీరు నిద్రకే పోతున్నది. అంటే రోజులో 8 గంటలన్న మాట. ఓ 30 ఏండ్లు నిద్రకే పోతుంది. రోజూ ఓ రెండు గంటలు కాల కృత్యాలకే పోతుంది. అంటే 4 ఏండ్లు

పోతుంది. చదువుకోసం కనీసం 25 ఏండ్ల వరకు జీవితం పోతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత ఓ అయిదేళ్ళు ఇంటి దగ్గరే అయిపోతుంది. ఈ లోపు పెళ్ళి, పిల్లకు పడే పాట్లకోసం సమయం తీస్తే మీరు నిజంగా ఉద్యోగం చేసే సమయం 10 ఏండ్లు ఉంటుందేమో. అలాంటప్పుడు రోజుకు 500 ల రూపాయలు సంపాయిస్తే ఎంతైతుందో లెక్క లెయ్యండి. ఇక మీకు మిగిలేదిమిటో మీరే లెక్కలేసుకోండి.

## 33. జీవ వైవిధ్యం నుంచి నేర్చుకోండి...

మనం నివసించే ఈ ప్రపంచం చాలా గొప్పది. దీని గురించి ఎంత తెలుసుకున్నా, ఇంకా తక్కువే. అందుకే ప్రపంచ దేశాలన్నింటిలో వేల సంవత్సరాలనుంచి పరిశోధనలు జరుగుతున్నా ఏ విషయమూ ఓ కొలిక్కి రాలేదు. కాని మన భారతదేశ సంస్కృతి, దాని మహోన్నతం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రపంచంలో అన్ని మతాల కన్నా సనాతనమైంది హిందూ మతం. అంతే కాదు భారత దేశ సంస్కృతీ అంతే గొప్పదని గుర్తించుకోవాలి. మన భారత, భాగవత పురాణాలు ఇతిహాసలను తిరగేస్తే మనం ఎంతో నేర్చుకోవచ్చు. అండపిండ బ్రహ్మాండంలో మన 32వేల కోట్ల జీవరాశులాన్నాయని పురాణాలు చెప్తాయి. అందులో ప్రతి జీవి కి ఓ ప్రత్యేకత ఉందన్న విషయాన్ని మనం తెలుసుకోవాలి. అలాగే మనిషికీ ఓ ప్రత్యేకత ఉంటుంది. అదేంటంటే మంచీ చెడు అని ఆలోచించే గుణం. మనం చేసే పని మంచిదా? కాదా? అని ఒక్క సారి ఆలోచించి, దాన్ని అమలు చేయగలిగితే మనిషికి అంతకంటే జీవితంలో సాధించే అవసరమే ఉ ండదు. కుక్కనూ, సాలెపురుగునూ, చీమనూ... ఏ ప్రాణిని తీసుకున్నా ఎదో ఒక గొప్ప గుణం కనిపిస్తుంది. కాని మనకు ఆ గుణాలను

గుర్తించే మనసుండాలి. మనం ఎవరినైనా తిట్టేటప్పుడు తిడతాం. కుక్క అంటూ అవమానపరిచే విధంగా మాట్లాడుతాం. కాని కుక్కకు కూడా ఆదర్శ వంతమైన గుణం ఉంది. కుక్కకు ఓ సారి అన్నం పెట్టి చూడండి. ఒక్కసారి మీరు పెట్టిన అన్నం తినగానే.. అది విశ్వాసం చూపిస్తుంది. మీరు కనిపించగానే తోక ఊపుతూ మీ వెనకాలే వస్తుంది. అందుకే ఈ జగత్తులో కుక్కకంటే విశ్వాసమంతమైన జీవీ లేదు. కెనరా బ్యాంకువారు తమ 'ఎంబ్లెమ్' లో కుక్కను పెట్టుకున్నారు. ఆ బొమ్మ తమ మదుపర్ల డబ్బును భధ్రపరచడంలో కుక్కలా కాపలా కాస్తామని, కుక్కలా విశ్వాసంగా ఉంటామని చెప్పకనే చేపుతుంది.

అలాగే సాలెపురుగును తీసుకోండి నాలుగు గోడల మధ్య అది తన గూడును ఎలా అల్లుతుందో. ఎలాంటి ఆధారం లేకుండా ఆ గోడనుంచి ఈ గోడకు ఎలా అల్లుతుందో చూడండి. ఎప్పుడైనా సాలె పురుగు తన గూడును అల్లుతుంటే ప్రత్యక్షంగా చూడండి. దాన్ని చూసిన తరువాత మీకు జీవీతానికి కావలసిన కొత్త ఉత్సాహం వచ్చేస్తుంది.

అలాగే చీమ ను చూడండి. చీమలు ఎక్కడ కనిపించినా వరుసగానే వెళ్తుంటాయి. చీమ చాలా క్రమశిక్షణ కలిగిన జీవి. ఎన్ని చట్టాలు వచ్చినా, పోలీసులు ఎన్ని సార్లు చాలాన్లు రాసినా మనం ట్రాఫిక్ రూల్స్ ను పాటించం. మనదేశంలో ట్రాఫిక్ రూల్స్‌ను పాటించకపోవడం వల్లే ఎక్కువగా రోడ్ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఓ సర్వే లో తేలింది. అంతేకాదు ఆ యాక్సిడెంట్లలో చనిపోయే వారి సంఖ్య కూడా ఎక్కువే, చీమకు క్రమ శిక్షణే కాదు దానికి ముందు జాగ్రత్త కూడా ఎక్కువే. అంతేకాదు అది సామాజిక జీవి కూడా. మీరు ఎక్కడైనా చూడండి గుంపులు గుంపులుగానే

కనబడతాయి తప్ప ఒక్కటిగా ఎక్కడా కనిపించదు. అలాగే చీమలు తన బరువు కంటే 12 రెట్లు ఎక్కువున్న బరువునూ కదిలిస్తుందట. మనిషి ఆకారంలో, మనిషికున్న మెదడును బేరీజువేసుకుంటే మరి మనిషి ఎలా ప్రవర్తించాలి. వాటిని చూసి మనం నెరవేర్చుకోవాల్సిన అవసరం ఉందా? లేదా? ఒక్క సారి ఆలోచించండి.

## 34. ఈ రోజే మీకు ఆఖరైతే ఎలా ఉంటుందో ఆలోచించండి...

మనం అందరం ఈ మధ్య మనుషుల్లో మోరల్ వాల్యూస్ (నైతిక విలువలు) తగ్గిపోతున్నాయని అనే వాళ్ళని చూస్తుంటాం. కాని మనలో కూడా మోరల్ వాల్యూస్ తగ్గిపోయాయా? అని ప్రశ్నించుకోవడానికి ఇష్టపడరు. చాలా మంది చిన్న చిన్న విషయాలకే అబద్ధాలు అడుతుంటారు. అబద్ధం ఆడటం ఓ తప్పులాగనే అనిపించదు. సునాయాసంగా అబద్ధాలు ఆడుతూ ఆనందిస్తుంటారు. ఉదాహరణకి ఎవరైనా ఫ్రండ్ ఫోన్ చేస్తే అదే ఊర్లో ఉన్నా ఎక్కడో ఉన్నానని చెపుతారు. ఆఖరుకు తల్లిదండ్రులకూ కూడా ఎక్కడున్నావని అడిగితే సినిమాటాకీసులో ఉండి, కాలేజీలో ఉన్నట్లు అబద్ధాలు చెబుతున్నారు. విద్యార్థులే కాదు పెద్దలుకూడా ఈ విషయాన్ని గ్రహించాలి. ప్రతి ఒక్కరూ మన జీవితంలో ఇదే ఆఖరని ఆలోచించాలి. ఆఖరు రోజని ఎప్పుడైతే అనుకుంటావో మరొకరి డబ్బు అవసరమేమిట? అబద్ధాలాడే అవసరమేమిటి? అనే ప్రశ్నలు మనసులో ఉదయిస్తాయి. అప్పుడు మనం తప్పులెందుకు చేయాలి.

రేపు చచ్చిపోయే వాళ్ళం ఈ రోజైనా మంచిగా బతుకొచ్చు కదా అని అనిపిస్తుంది. కాబట్టి మనం రేపు చనిపోతామని అనుకుంటే ఇక మనం ఎన్నో అనవసర, ఆడంబరాలైన కోరికలను జయించేయవచ్చు. చనిపోయింతరువాత మనం తీసుకుపోయేదేమీ లేదు. అలాంటప్పుడు ఈ డబ్బు ఎందుకు? ఇక్కడ బతకటానికే కదా. ఇక రేపు చనిపోయే వాడికి డబ్బు ఎందుకని అనుకున్నప్పుడు, తప్పకుండా ఆలోచనలో మార్పు వస్తుంది. మనం చాలా రోజులు ఇక్కడ బతుకుతామనుకుని తప్పులు చేస్తుంటాం. కాని బతికున్నన్ని రోజులు విలువలతో జీవించాలని ఆలోచన రాదు. ఏ రోజు కా రోజు ఆఖరని అనుకుని బతకండి. మీ లో చాలా మార్పు వస్తుంది. రోజు రోజకు తగ్గిపోతున్న మోరల్ వాల్యూస్ (నైతిక విలువలు) ను పెంచడానికి తామే ఎందుకు కారణం కావద్దని ఆలోచించాలి. ప్రతి ఒక్కరూ ఎవరికి వారు, పరోపకారం, మానవత్వం లాంటి మోరల్ వాల్యూస్ (నైతిక విలువలు) ను పెంచగలిగితే సమాజంతో మార్పు రావాటానికి ఎంతో సమయం పట్టదు.

ఇక్కడో కథ చెప్పాలి. ఒక నదిలో పడవల పందెం జరుగుతోంది. పోటీ రసవత్తరంగా సాగుతోంది. ఓ వ్యక్తి చాలా స్పీడ్ గా బోట్ నడుపుతున్నాడు. అందరూ అతనే పోటీలో నెగ్గుతాడని అనుకుంటున్నారు. ఈలలు కొడుతున్నారు. చప్పట్లుకొట్టి ప్రోత్సహిస్తున్నారు. మిగతా పోటీదారుల పడవలు చాలా దూరంలో వెనుకే ఉన్నాయి. కాని ఇంతలో ముందు వెళ్తున్న ఓ బాతుల గుంపు ఆ పవడకు అడ్డంగా వచ్చాయి. పడవను ముందుకు పోనిస్తే ఆ

బాతులు చచ్చిపోతాయి. లేక పోతే ఆ పడవ నడిపే వాడు పోటీలో ఓడిపోతాడు. కాని అతను పడవను పక్కకు తప్పించి అడ్డంగా పోనిచ్చాడు. ఆ బాతులు దాటీ పోయింతరువాత, తిరిగి ముందుకు పోనిచ్చాడు. అంతలో వెనుక నున్న పోటీదారులు ముందుకు వెళ్ళి పోటీలో నెగ్గారు. కాని ముందు వెళ్తున్న ఇతడు వెనుకబడి, పోటీలో ఓడిపోయాడు. కాని జనంమాత్రం చప్పట్లు కొడుతూనే ఉన్నారు. ఈలలు వేస్తూనే ఉన్నారు. ఈ పడవ నడిపే వాడు పోటీలో ఓడిపొయ్యి ఉండవచ్చు కాని, జీవితంలో ఓ మహోన్నత వ్యక్తిగా, మానవత్వం ఉన్నవాడుగా మిగిలిపోయాడు. బాతులపైకి పడవను నడిపి వాటి చావుకు కారకుడు కాలేదు. ఇంతకంటే మరో విజయం ఉంటుందా? అతని మహోన్నత వ్యక్తిత్వం ముందు ఈ పోటి గెలుపు కూడా చిన్నబోయిందంటే అతిశయోక్తి కాదు.

అలాంటిదే మరో కథ... ఓ చోట గుడ్డి, చెవిటి, అవిటి పిల్లల ఆటల పోటీలు జరుగుతున్నాయి. గుడ్డి, చెవిటి, అవిటి పిల్లలకు పరుగు పందెం జరుగుతోంది. ఒక గుడ్డి పిల్లవాడు అందరి కంటే ముందు పరిగెడతున్నాడు. ప్రేక్షకులు చప్పట్టు కొడుతున్నారు. కాని ఇంతలో ఆ పిల్లవాడికి రాయి తగిలి క్రింద పడ్డాడు. ఏడుస్తున్నాడు. వెనుక నుంచి పరుగు పందెంతో పోటీ పడుతున్న వాళ్ళందరూ వచ్చి అతన్ని లేసి తిరిగి పరిగెట్టమని ప్రోత్సహించారు. ఈ సంధర్యంలో కూడా పిల్లలు అవిటి వారైనా, వారి గొప్పతనం ముందు ఈ పోటీయే చిన్నబోయిందంటే అతిశయోక్తి కాదు. ఒక్కోసారి విజయం కంటే ఓటమే మనిషిని మహోన్నత స్థానంలో నిలబెడుతుంది. 'సక్సెస్ ఫుల్

పర్సన్' కంటే 'గ్రేట్ పర్సనాలిటీ' గా మిగలడంలోనూ ఎంతో ఆత్మతృప్తి మిగులుతుంది.

## 35. పని చేయండి ఫలితం అదే వస్తుంది..

మనం అందరం పని చేసే ముందే మనకేం లాభముంటుందని ఆలోచిస్తుంటాం. చదువుకునే ముందే ఏ ఉద్యోగం వస్తుంది. దాని జీతమెంతుంటుంది. అని ఆలోచిస్తుంటాం. మనం ముందుగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని పనిచేయడం మంచిదే. కాని ఫలితం కోసమే పనిచేస్తే పని పై కంటే లక్ష్యం పైనే ఎక్కువ ధ్యాస పెడతాం. అలా కాకుండా ఒక సారి లక్ష్యం ఏర్పాటు చేసుకున్న తరువాత ఫలితం ఎప్పుడు వచ్చినా నిరంతరం పనిచేసుకుంటూ పోవాలి. ఉదాహరణకు మనం రైళ్ళో వెల్తుంటాం. చిన్న చిన్న పిల్లలు ఓ బట్టనో, చీపురునో పట్టుకుని ప్రయాణీకులు వేసిన చెత్తను ఊడుస్తుంటారు. ఊడ్చిన తరువాత చేయి చాస్తారు. ఓ రూపాయి ఇస్తే తీసుకుంటారు. ఇవ్వకపోయినా వెళ్ళిపోతారు. అయితే మనం అడుక్కునే వారి కంటే ఇలాంటి పిల్లలకు రూపాయిచ్చినా నష్టం లేదు. ఎందుకంటే ఆ పిల్లాడు మనం ప్రయాణం చేసే రైలు బోగిని శుభ్రం చేసి డబ్బులడిగారు. అసలు ప్రయాణీకులెందరో పల్లీలు.. తదితర తినుబండారాలు తిని వాటి పొట్టును కిటికీ లోంచి బయటికి పారేయాలన్న సివిక్ సెన్స్ లేకుండా రైలు బోగీలను చెత్తా చెదారంలో నింపేస్తారు. వారిల్లైతే వారలాగే పారేస్తారా? దిగే స్టేషన్ రాగానే వారు దిగిపోతారు. కాని వారు దిగిన తరువాత కూడా ఆ రైలులో మరెందరో

యాత్రికులు ప్రయాణిస్తారన్న విషయం వారికి గుర్తుకురాదు. చెత్తా చెదారంతో కూడిన బోగీలో వారు కూర్చోవాల్సి వచ్చినప్పుడు వారికెలా అనిపిస్తుందో ఎవరూ ఆలోచించరు. పేరుకు నాగరీకులమని చెప్పుకునే మనం నాగరీకుల్లాగ ప్రత్నిస్తున్నామా.. ఎవరికి వారు ప్రశ్నించుకుంటే ఏం జవాబు చెప్పుకోవాల్సి వస్తుందో.. ఒక్కసారి ఆలోచించండి. ప్రభుత్వ ఖజానాలో ఎక్కువ శాతం ఉద్యోగుల జీతాలకే పోతున్నదట. కాని ఎక్కడా మన దేశంలో స్వచ్ఛత కనిపించదు. ప్రభుత్వానికి, అధికారుల్లో, కింది స్థాయి ఉద్యోగుల్లో ఎంత నిబద్దత ఉందో పక్కన పెడితే ఓ దేశ పౌరులుగా, నాగరికులమనబడే మనం ఇలాంటి ఎంత అనాగరికంగా ప్రవర్తిస్తున్నామో, ప్రతి ఒక్కరం ఆలోచించ గలిగితే మన దేశాభివృద్ధి మరింత పుంజుకోదా..

## 36. సక్సెస్ ఫుల్ పర్సనాలిటీ కావాలను కుంటున్నారా... గ్రేట్ పర్సనాలిటీ కావాలనుకుంటున్నారా?

ప్రతి తల్లిదండ్రీ తన పిల్లలు సక్సెస్ సాధించాలని, జీవితంలో ఎతో ఎత్తుకు ఎదగాలని, పెద్ద ఉద్యోగంలో స్థిరపడాలని కోరుకుంటారు. పిల్లల్ని చదివించాలనో, జీతాలు చాలటంలేదనో అక్రమ మార్గంలో డబ్బులు కూడ బెడతారు. కాని దాని ఫలితం తమ పిల్లలపై ఉంటుందన్న విషయం వారికి తెలియదు. డబ్బులు ఎన్ని ఉన్నా తక్కువే. ఇంకా ఇంకా సంపాయించాలని ఉంటుంది. అందుకే

ఇన్ని అనర్థాలు. అయితే డబ్బులు కావాలసిందే, కాని అన్నింటిని డబ్బులతో సాధించలేరు. డబ్బులు సంపాయించి పెట్టే కంటే తల్లిదండ్రులు పిల్లలకు డబ్బులు ఎలా సంపాయించాలో, వాటి విలువ తెలుసుకునేట్లు చేయాలి. అలాగే ఈజీ మని వల్ల వచ్చే అనర్థాలను వారికి తెలయచేయాలి. తల్లిదండ్రులు తమ పిల్లలు పెద్ద పెద్ద డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని ఎలా అనుకుంటున్నారో, అలాగే దాని కంటే ముందుగా మంచి మనుషులు కావాలని కోరుకోవాలి.

అందకు శిక్షణ చిన్నప్పటినుంచే ఇవ్వాలి. విద్యార్థులు కూడా గ్రేట్ పర్సనాలిటీ (గొప్ప వ్యక్తు) ల గురించి, సక్సెస్ ఫుల్ పర్సనాలిటీ (విజేత) ల గురించి తెలిసుకుని, వాటి మధ్య ఉన్న తేడా గమనించాలి. ఉదాహరణకు సుభాష్ చంద్రబోస్ ను తీసుకోండి. సుభాస్ చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం ఎంతో తపించాడు, కృషిచేశాడు. అందుకోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేశాడు. బ్రిటిష్ వాళ్ళను ఎదిరించడానికి యువకులను సైనికులుగా తీర్చిదిద్దటానికి ఎంతో కష్టపడ్డాడు. కాని స్వాతంత్ర్యం సంపాయించడంలో సఫలీకృతుడు కాలేదు. కాని ఈ రోజుకూ అతన్ని గ్రేట్ పర్సనాలిటీగా గుర్తించుకున్నాం. అంటే తాను నమ్మినదానికోసం ప్రాణాలను సైతం ఫణంగా పట్టినందువల్లే అతను గ్రేట్ పర్సనాలిటీ అయ్యాడు. ఒక్కోసారి మన ప్రయత్నంలో విజయం సాధించక పోయినా, మనం ఎన్నుకున్న దారి, ఎన్నుకున్న లక్ష్యం గొప్పగా ఉంటే మనమూ గొప్ప వాళ్ళమై పోతాం. విజయమొక్కటే ముఖ్యం కాదు. మనం ఎనుకున్న మార్గమూ గొప్పగా ఉండాలి.

# 37.వరల్డ మ్యాప్ చూసారా.
# అంతా గందరగోళమే...
# అలాగే జీవితమే గందరగోళం..

ఒక్క సారైనా వరల్డ్ మ్యాప్ చూశారా... చూసే ఉంటారు. చూడక పోతే ఓ సారి చూడండి. మొదటి సారి చూసినపుడు అంతా గీతలతో గందరగోలంగా కనిపిస్తుంది. కాని ఈ సారి పరిశీలనగా చూడండి... ఏ గీత దేన్ని సూచిస్తున్నదని. అక్షాంశాలు రేఖాంశాలు, సముద్రాలు, నదులు, కొండలు, అడవులు, రైలు మార్గాలు, రోడ్డు మార్గాలు, దేశాలు, ఖండాలు, వాటి సరిహద్దులు, వాటిని పద్దతిగా గుర్తుంచుకోగలిగితే ఆ మ్యాప్ మీకెంతో ఉపయోగపడుతుంది. భయపడి, నా కెందుకేలే అని దాంట్లో తొంగి చూడటం మానేశారో.. మీ కెంతకూ అర్ధం కాదది. అలాగే జీవితమే ఓ వరల్డ్ మ్యాప్ (ప్రపంచ పటము) అనుకోండి. ఒక్కొక్క విషయాన్ని జాగ్రత్తగా తెలుసుకుంటే పూలపాన్పే.. లేదంటే ముళ్ళ బాటే.. ఇక మీ జీవితాన్ని మీరెలా తీర్చిదిద్దుకుంటారో మీ ఇష్టం. ఇంకా సమయం మించి పోలేదు...

**సెలవ్.**